Follow: @ANNTELUGU
22-08-2026
ANN తెలుగు
# మహా పత్రిక
శనివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 228 పేజీలు-08 వెల-రూ.1
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## పెల్లెట్ గన్ గాయాలపై రాహుల్ ధర్నా

- ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయింపు
- బాధితుడితో కలిసి ఆందోళన

**ఢిల్లీ, మహా:** నీట్ నిరసనల్లో పోలీసుల బలప్రయోగంపై కాంగ్రెస్ ఆందోళన మరింత ఉద్ధృతమైంది. జూలై 20న జరిగిన నిరసనల్లో పెల్లెట్ గన్ గాయాలకు గురైన యువకుడు సాహిల్ లోచబ్‌కు న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆకస్మిక ధర్నాకు దిగారు. బాధితుడితో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఆయన.. ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేసే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు.జూలై 20న నీట్ అంశంపై జరిగిన నిరసన సందర్భంగా పోలీసులు పెల్లెట్ గన్ ప్రయోగించడంతో తనకు గాయాలయ్యాయని సాహిల్ లోచబ్ ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని కాంగ్రెస్ ఆరోపించింది. బాధితుడి ఫిర్యాదును

మిగతా 2వ పేజీలో

### టాప్ న్యూస్



**సీఎం అమెరికా పర్యటన రద్దు వెనుక బీజేపీ కుట్ర**

- తెలంగాణ పెట్టుబడులకు కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోంది
- ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు

02

**రాయదుర్గం భూములకు రికార్డు ధర**




- మే నెల రికార్డును అధిగమించిన పాన్మక్తా వేలం.

02

వెండితెర 'షావుకారు'

**జానకి ఇకలేరు**



- 94 ఏళ్ల వయసులో కన్నుమూత
- ఏడు దశాబ్దాల సినీ ప్రస్థానానికి ముగింపు

02

## సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు

# కేంద్రం రెడ్ సిగ్నల్

### తెలంగాణకు కేంద్రం మరో అవమానం

అవును నిరాకరించాం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం

రాజకీయ కారణాలతోనే తిరస్కరించినట్లు వెల్లడి

అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణపై సీఎం రేవంత్ విస్మయం

**హైదరాబాద్, మహా :**
తెలంగాణకు కేంద్రం మరోషాకిచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు కేంద్రం రెడ్ సిగ్నల్ ఇచ్చింది. తెలుగురాష్ట్రాల చరిత్రలో ఇలాంటి సంఘటన జరగడం ఇదే ప్రథమం. బ్రిటన్ కు వెళ్ళనిచ్చిన కేంద్రం అమెరికా పర్యటనకు సీఎంకు అనుమతినివ్వకపోవడం తెలంగాణ ప్రజలను, ప్రభుత్వాన్ని అవమానించడమేనన్న చర్చ జరుగుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం ఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్

మిగతా 2వ పేజీలో




### కత్తిపూడిలో కల్తీ కాటు

- ప్రాణాలతో యథేచ్ఛగా చెలగాటం
- పొద్దుతిరుగుడు నూనె ముసుగులో విడి నూనె.
- పల్లెలపై విషం చిమ్ముతున్న అక్రమార్కులు
- మన్యవాసులే లక్ష్యంగా నకిలీ దందా
- తుప్ప పట్టిన పీపాల్లో వంటనూనె
- నిద్రమత్తులో ఆహార భద్రతా అధికారులు

03

### ఎంపీ లింగమనేని కుమారుడు సంజూష్ అరెస్ట్

- రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న ఆరోపణలను ఖండించిన అధికారులు

02



## మంత్రివర్గం నుండి కొండాసురేఖ

# బర్తరఫ్?

### నేడో.. రేపో నిర్ణయం



- కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేసే అవకాశం
- తీవ్ర ఆగ్రహంగా సీఎం, మంత్రులు, పార్టీ నేతలు
- చర్యలు తప్పవని.. సీఎం, హైకమాండ్ సంకేతాలు
- చిన్నారెడ్డి తీరుపైనా ఆగ్రహం.. ప్లానింగ్ బోర్డుపదవి నుండి తొలగించే అవకాశం

**హైదరాబాద్, మహా :**
రాష్ట్రముఖ్యమంత్రిపై నేరుగా ఆరోపణలుచేసిన కొండా ఫ్యామిలీ పొలిటికల్ చిక్కులు కొని తెచ్చుకుంది. మంత్రి కుమార్తె నేరుగా సీఎంపై తీవ్ర విమర్శలు చేసినా ఆ వ్యాఖ్యలకు తనకు సంబంధం లేదని కొండా సురేఖ వివరణ ఇవ్వడంపై హైకమాండ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పదవులు అనుభవిస్తూ.. తనపై నేరుగా ప్రతిపక్షాలు కూడా చేయని రీతిలో విమర్శలు చేయడంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీనేతలు తీవ్రస్థాయిలో భగ్గుమంటున్నారు. సొంతజిల్లాలో ఒక్క ఎమ్మెల్యే కూడా కొండా సురేఖకు మద్దతుగా లేకపోగా, దేవాదాయ శాఖ, అటవీశాఖలో ఆమె పనితీరు వివాదాస్పదమైంది. కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీకి పెద్ద తలనొప్పులు తేగా, ఒక దశలో సోనియాగాంధీకి కూడా నేరుగా ఫిర్యాదులు వెళ్ళాయి. ఆ సమయంలో ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్ ఆమెను వెనుకేసుకొచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై, ఎంపీ వేం నరేందర్ రెడ్డిపై కొండా ఫ్యామిలీ

మిగతా 2వ పేజీలో




## మంత్రి కొండా సురేఖపై

# తిరుగుబాటు

### భర్తరఫ్ చేయాలన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

- కూతురు సుష్మితా పటేల్ వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని నిలదీత
- సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సంహించేది లేదని స్పష్టం
- సీఎల్పీలో భేటీ తర్వాత మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**హైదరాబాద్, మహా :**
సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత బహిరంగంగా చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ ఖండించకపోవడంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వంత కూతురు సుష్మిత సీఎంపై లేని పోని వ్యాఖ్యలు చేసినప్పటికీ మంత్రిగా కొండా సురేఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని వారు నిలదీశారు. సుష్మిత వ్యాఖ్యలను తామంతా తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మంత్రి కొండా సురేఖ తన కుమార్తె సుస్మిత మాట్లాడిన మాటలను ఖండించాలని డిమాండ్ చేశారు. ఏదైనా సమస్య ఉంటే సీఎల్పీ సమావేశం, పీసీసీ సమావేశంలో మాట్లాడాలని సూచించారు. సీఎంపై ఎవరు తప్పుడు ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సొంత పార్టీలో ఉండే నేతలు, సీఎం నిర్ణయాన్ని తప్పుపట్టడం సరికాదన్నారు. సీఎల్పీలో మంత్రి కొండా సురేఖ వివాదంపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు

మిగతా 2వ పేజీలో

## జనసేన తెలంగాణ అధికార ప్రతినిధిగా గడల



- గతంలో తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గా పని చేసిన గడల శ్రీనివాస్
- కీలక పదవిని అప్పగించిన పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు తెలిపిన శ్రీనివాస్
- పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని వెల్లడి

03



### మంత్రి కొండా సురేఖపై

# తిరుగుబాటు

**( మొదటి పేజీ తరువాయి )**
నాయిని రాజేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కూచుకుళ్ల రాకేశ్ రెడ్డి, బాలు నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, వంశీ కృష్ణ, వీర్లపల్లి శంకర్, వెడ్మ బొజ్జు, బత్తుల లక్ష్మారెడ్డి, మందుల సామేల్, కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి సొంత పార్టీ నేతలు అండగా ఉండాలని అంతేకాని, విమర్శించడం సరికాదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. చెట్టు కింద ఉండి చెట్టుకొమ్మనే నరుక్కొనే వైఖరి సరికాదన్నారు. కొండా సుస్మిత వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు బలం ఇచ్చినట్లు అవుతుందన్నారు. సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని మంత్రి కొండా సురేఖ చెప్పడం ఆమోద యోగ్యం కాదని, సుస్మిత వ్యాఖ్యలతో సంబంధం లేకుంటే కొండా సురేఖ ఖండించాలని వారంతా డిమాండ్ చేశారు. మంత్రి కుమార్తె చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం మూల్యం చెల్లిస్తుంటే, మీరు మాత్రం ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. వారి భాష ప్రతిసారీ పార్టీకి తలనొప్పిగా మారుతుందని, కొండా సురేఖ గతంలోనూ నోరుజారి పార్టీకి ఇబ్బంది తెచ్చారని గుర్తు చేశారు. ఇలా మాట్లాడే వారిపై ఏఐసీసీ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు.

10 రాక్షస పాలనను అంతమొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి వచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎంతో పడ్డారని గుర్తు చేశారు. సీఎంపై అనవసర ఆరోపణలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీకి తలనొప్పిగా మారిన వ్యక్తులను పదవుల నుంచి తప్పించాలని కోరారు. బజారుకు వచ్చి మాట్లాడటం కాంగ్రెస్ సంస్కృతి కాదని మండిపడ్డారు. సీఎంకు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సుస్మిత వ్యాఖ్యలను గ్రామీణ స్థాయి కార్యకర్తలు కూడా అసహ్యించుకుంటున్నారని ధ్వజమెత్తారు. సీఎంను బలహీనపరచాలనే ప్రతిపక్షాల కుట్రను వీరు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం, ప్రభుత్వాన్ని బలహీనపరిచే వారిపై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి వాళ్లు ఎన్ని కుట్రలు చేసినా, ప్రజలు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించిన వారికి షోకాజ్ నోటీసు ఇచ్చి సరిపెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లో కొండా సురేఖ భాగం, మరి ఆ నిర్ణయాలను ఆమె కుమార్తెనే విమర్శిస్తుంటే ఖండించరా? అని నేతలు ప్రశ్నించారు. మంత్రి సురేఖను వెంటనే బర్తరఫ్ చేయాలని వారు పార్టీ అధిష్టానాన్ని కోరారు. ప్రతిపక్షాలకు అస్త్రాలు అందించేలా కొండా సుస్మిత వ్యాఖ్యలున్నాయని, ఇది సరికాదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. విచ్చలవిడిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నాలుగు పార్టీలు తిరిగొచ్చినోళ్లు ఒరిజినల్ కాంగ్రెస్ అంటున్నారని ఎద్దేవా చేశారు. వారు ఏ పార్టీలో సక్రమంగా లేరని గుర్తు చేశారు. కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్‌లోకి వెళ్లి మళ్లీ కాంగ్రెస్‌కు వచ్చారన్నారు. రేవంత్ ను తామే సీఎం చేశామని తుపాకీ రాముడిలా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎంపీ ఎన్నికల్లో వరంగల్‌లో 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ వచ్చిందని, ఒక్క సురేఖ నియోజకవర్గంలోనే కాంగ్రెస్‌కు మెజార్టీ రాలేదన్నారు. తమ పార్టీలోనే కొందరు గుంటనక్కలు ఉండి వీళ్లను నడిపిస్తున్నారని మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తప్పించాలని డిమాండ్ చేశారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు ఆమెవి కాదని, అవి కొండా సురేఖ మాటలేనని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు విమర్శించారు. సుస్మిత ఇలాంటి మాటలు మాట్లాడటం ఇదే తొలిసారి కాదన్న ఆయన కాంగ్రెస్‌లోనే ఉంటూ పార్టీనే ఖతం చేయాలని చూడటం సరికాదని అన్నారు. అటవీశాఖ మంత్రిగా కొండా సురేఖ తన శాఖపై ఎన్ని రివ్యూలు చేశారని ప్రశ్నించారు. పార్టీలో ఎవరు తప్పు చేసినా ఏఐసీసీ చర్యలు తీసుకోవాలని, బహిరంగంగా మాట్లాడే వారిపై చర్యలు తీసుకోకుంటే పార్టీ నష్టపోతుందని అన్నారు.

### మంత్రివర్గం నుండి

# కొండాసురేఖ బర్తరఫ్?

**( మొదటి పేజీ తరువాయి )**
బహిరంగంగా అనేకసార్లు విమర్శలు చేయగా, పలువురు మంత్రులు మధ్యవర్తిత్వం చేయడంతో మెత్తపడ్డారు. ఈసారి అలాంటి లైఫ్ లైన్ లు ఏవీలేవని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 23న రావడంతోనే బర్తరఫ్ ఖాయమన్న చర్చ జరుగుతోంది. శుక్రవారం 20మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రెస్ మీట్ పెట్టి కొండాసురేఖను మంత్రివర్గం నుండి తప్పించాలని, కొండా ఫ్యామిలీని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని కోరింది. సీఎల్పీలో ఈమేరకు తీర్మానం కూడా చేశారు. కొండా స్థానంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య లేదా రామచంద్రనాయక్ కు ఛాన్స్ దక్కే అవకాశం కనబడుతోంది. గతంలో కొండా సురేఖ పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ వంటి నేతలు సానుకూలంగా ఉండగా, ఇపుడు నేరుగా ముఖ్యమంత్రిని, మంత్రులను దూషించడంతో ఎవరూ జోక్యం చేసుకోవడానికి సిద్ధంగా లేనట్లు కనబడుతోంది.

**చిన్నారెడ్డిపై కూడా**
చిన్నారెడ్డికి ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ పదవినిచ్చినా, గౌరవానికి భంగం లేకుండా వ్యవహరించినా అసమ్మతి రాజకీయాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి, పార్టీనేతలు ఆగ్రహంగా ఉన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి నేరుగా పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గేను కలిసి ఫిర్యాదుచేయగా, చిన్నారెడ్డి వర్గీయులు గాంధీభవన్ ను ముట్టడించారు. పార్టీపరమైన అంశం ఎలా ఉన్నా ప్రభుత్వపదవుల్లో ఉన్న వారు బాధ్యతగా ఉండాలన్న సంకేతం పంపేందుకు ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ పదవినుండి తప్పించే అవకాశం ఉంది.

# రాయదుర్గం భూములకు రికార్డు ధర

**ఎకరం రూ.264 కోట్లు**
**మే నెల రికార్డును అధిగమించిన పాన్మక్తా వేలం.**

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ రాయదుర్గం ప్రాంతంలోని భూముల ధరలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. పాన్మక్తాలోని సర్వే నంబర్ 83/1లో ఉన్న 5.25 ఎకరాల భూమికి తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ నిర్వహించిన వేలంలో ఎకరానికి ఏకంగా రూ.264 కోట్ల ధర పలికింది. దీంతో హైదరాబాద్ భూముల మార్కెట్ లో మరో కొత్త రికార్డు నమోదైంది.
ఇదే సర్వే నంబర్‌లో మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరానికి రూ.237 కోట్ల ధర పలికింది. తాజాగా జరిగిన వేలంలో ఆ ధరను అధిగమిస్తూ ఎకరానికి రూ.264 కోట్లు పలకడం విశేషం. అంటే గత వేలంతో పోలిస్తే ఎకరానికి రూ.27 కోట్ల మేర ధర పెరిగింది.

**5.25 ఎకరాలకు భారీ డిమాండ్**
పాన్మక్తాలోని 5.25 ఎకరాల భూములకు జరిగిన వేలంలో పెట్టుబడిదారుల నుంచి గట్టి స్పందన లభించింది. హైదరాబాద్‌లో అత్యంత కీలకమైన ప్రాంతాల్లో రాయదుర్గం ఒకటిగా మారడం, ఐటీ సంస్థలు, అంతర్జాతీయ కంపెనీల కార్యాలయాలు, వాణిజ్య కార్యకలాపాలు వేగంగా విస్తరిస్తుండటంతో ఈ ప్రాంత భూములకు భారీ డిమాండ్ కొనసాగుతోంది.
ప్రధాన రహదారులు, మెట్రో, ఐటీ కారిడార్, గచ్చిబౌలి-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు సమీపంలో ఉండటం కూడా భూముల విలువ పెరగడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. **తగ్గని హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు**
రాయదుర్గం, పాన్మక్తా ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల వేలానికి లభిస్తున్న స్పందన హైదరాబాద్‌లో ఉన్న భారీ పెట్టుబడి సామర్థ్యాన్ని మరోసారి చాటుతోంది. ఎకరం ధర రూ.264 కోట్లకు చేరడం ద్వారా అత్యంత విలువైన వాణిజ్య భూముల విషయంలో హైదరాబాద్ దేశంలోని ప్రముఖ నగరాలతో పోటీ పడుతున్న పరిస్థితి స్పష్టమవుతోంది. మే నెలలో నమోదైన రూ.237 కోట్ల రికార్డును కేవలం కొన్ని నెలల్లోనే అధిగమించడం ద్వారా రాయదుర్గం భూములకు ఉన్న డిమాండ్ ఏ స్థాయిలో ఉందో తాజా వేలం వెల్లడించింది.

# ఎంపీ లింగమనేని కుమారుడు సంజూష్ అరెస్ట్

**రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న ఆరోపణలను ఖండించిన అధికారులు**

**హైదరాబాద్, మహా :** మాదాపూర్‌లో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం కేసులో జనసేన ఎంపీ లింగమనేని రమేశ్ కుమారుడు లింగమనేని సంజూష్ (21)ను ఇంకా అరెస్టు చేయకపోవడంపై సైబరాబాద్ పోలీసులు వివరణ ఇచ్చారు. తాము నిబంధనల ప్రకారమే వ్యవహరించామని, ఈ విషయంలో ఎవరి పలుకుబడికి లొంగలేదని వారు స్పష్టం చేశారు. ఆగస్టు 16న మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ సమీపంలో రోడ్డు దాటుతున్న భారతి ముఖి (26) అనే యువతిని సంజూష్ నడుపుతున్న ఆస్టన్ మార్టిన్ కారు అతివేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతురాలు భారతి ఒక లైఫ్‌స్టైల్ స్టోర్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 106(1) (నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవించడం) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో గరిష్ట శిక్ష ఐదేళ్లు మాత్రమేనని, ఏడేళ్లలోపు శిక్ష పడే నేరాల్లో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదని సైబరాబాద్ డీసీపీ రితిరాజ్ తెలిపారు. సుప్రీం కోర్టు "అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్" కేసులో ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 35 కింద నిందితుడికి నోటీసులు జారీ చేసినట్లు వివరించారు. దర్యాప్తునకు సహకరించాలని ఆ నోటీసులో పేర్కొన్నట్లు వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే సంజూష్‌ను అదుపులోకి తీసుకుని ఆల్కహాల్, డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా ఫలితాలు నెగటివ్‌గా వచ్చాయని, తదుపరి నిర్ధారణ కోసం రక్త నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుడి రాజకీయ నేపథ్యం కారణంగానే పోలీసులు అరెస్ట్ చేయలేదని వస్తున్న ఆరోపణలను పోలీసులు ఖండించారు. అవి కేవలం నిరాధారమైన ఆరోపణలని కొట్టిపారేశారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, ఫోరెన్సిక్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నివేదికలు అందిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనల మేరకు అవసరమైతే అరెస్ట్ చేసే అంశాన్ని పరిశీలిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

### సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు

# కేంద్రం రెడ్ సిగ్నల్

**( మొదటి పేజీ తరువాయి )**
కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం కోసం ఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించనుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించాలని నిర్ణయించింది. సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది. భారతదేశ వ్యతిరేకశక్తులతో రేవంత్ చేతులు కలపబోతున్నట్లు బీజేపీ ఎంపీలు ఆరోపించడం, కేంద్రప్రభుత్వం దీనికి అనుమతి నిరాకరించడంపై విస్మయం వ్యక్తమవుతోంది. దేశవ్యాప్తంగా దీనిపై చర్చ జరుగుతోంది.



**రాజకీయ కారణాలతో నిరాకరించడం విస్మయం'**
అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి, విద్యా రంగ పురోగతి, యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాల కల్పనతో పాటు దేశ అభివృద్ధికి దోహదపడే లక్ష్యంతో ఈ పర్యటనను రూపొందించామని ఆయన పేర్కొన్నారు. రాజకీయ కారణాలతో పర్యటనకు అనుమతి నిరాకరించడం విచారకరమని అన్నారు. అయితే కేంద్ర నిర్ణయాన్ని గౌరవిస్తామని, యూకే పర్యటనను కొనసాగించి అక్కడి కార్యక్రమాలను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అమెరికాలోని బోస్టన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలను మాత్రం రద్దు చేశారు.

**'ప్రపంచ స్థాయి విద్యను హైదరాబాద్‌కు తీసుకురావాలి'**
అమెరికా పర్యటన ప్రధాన ఉద్దేశం ప్రపంచంలోని ప్రముఖ విద్యాసంస్థలను తెలంగాణకు తీసుకురావడమేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానానికి అనుగుణంగా అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పరచుకోవాలని భావించామని చెప్పారు. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల నుంచి విద్య, నైపుణ్యాలు, శిక్షణ పొందాలన్న తెలంగాణ యువత ఆకాంక్షలకు ఈ భాగస్వామ్యాలు సమాధానంగా నిలిచేవని పేర్కొన్నారు. ''దేశ నిర్మాణం, యువత భవిష్యత్తు విషయానికి వస్తే రాజకీయాలు, ఎన్నికలకు అతీతంగా అందరూ ఆలోచించాలి'' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**అధికారులకు కీలక ఆదేశాలు**
అమెరికా పర్యటన రద్దయినప్పటికీ అక్కడి విశ్వవిద్యాలయాలతో ఇప్పటికే ప్రారంభమైన చర్చలను నిలిపివేయరాదని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వివిధ విశ్వవిద్యాలయాలతో కొనసాగుతున్న సంప్రదింపులను అధికారులు ముందుకు తీసుకెళ్లాలని, అవసరమైన అవగాహన ఒప్పందాలు, భాగస్వామ్య ఒప్పందాలను పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణలో విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జ్ఞాన, నైపుణ్య కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ వంటి విద్యాసంస్థలు నగరాన్ని అత్యుత్తమ మానవ వనరుల కేంద్రంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుంచి ప్రపంచస్థాయి సాంకేతిక నాయకులు ఎదిగారని, ఐఐటీ, ఐఎస్‌బీ, ఐఐఐటీ, నల్సార్ వంటి సంస్థలతో నగరం అంతర్జాతీయ సంస్థలను, ప్రపంచస్థాయి సామర్థ్య కేంద్రాలను ఆకర్షించగలిగిందని పేర్కొన్నారు. ఇకపై ప్రపంచంలోని ప్రముఖ విద్య, నైపుణ్య సంస్థలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చి 21వ శతాబ్దపు తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మానవ వనరులను తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సాధారణ భారతీయ విద్యార్థి హైదరాబాద్‌లోనే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటీ, లండన్ బిజినెస్ స్కూల్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రపంచస్థాయి సంస్థలతో అనుసంధానమై విద్య, శిక్షణ, ధ్రువపత్రాలు పొందే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు. ''చాలామంది నాయకులు తమ పిల్లలను విదేశాలకు పంపాలని కోరుకున్నారు. కానీ ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలను భారత్‌కు తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను'' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అమెరికా పర్యటనకు కేంద్ర అనుమతి నిరాకరణతో రాజకీయంగా వివాదం చెలరేగినప్పటికీ.. యూకే పర్యటన ద్వారా విద్య, నైపుణ్యాలు, క్రీడలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై తెలంగాణ ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగించనుంది.

# పెల్లెట్ గన్ గాయాలపై రాహుల్ ధర్నా



**( మొదటి పేజీ తరువాయి )**
పోలీసులు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ రాహుల్ గాంధీ నేరుగా పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

**బాధితుడితో కలిసి పోలీస్‌స్టేషన్‌కు**
సాహిల్ లోచబ్‌తో కలిసి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న రాహుల్ గాంధీ.. ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి బాధ్యులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు స్వీకరించినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పోలీసులు నిరాకరిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.
పోలీసుల తీరును నిరసిస్తూ రాహుల్ గాంధీ పోలీస్‌స్టేషన్ బయటే బైఠాయించారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు, ఎఫ్ఐఆర్ నమోదు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

**ఆందోళనలో ప్రియాంకా గాంధీ**
రాహుల్ గాంధీ చేపట్టిన ధర్నాలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ కూడా పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిరసనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, నీట్ నిరసనల్లో పోలీసులు అతిగా బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో తాజా ధర్నాకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. పోలీసుల చర్యలు, నిరసనకారులకు గాయాలు, బలప్రయోగం నిబంధనలకు అనుగుణంగా జరిగిందా అనే అంశాలను ఆ కమిటీ పరిశీలించనుంది. తాజా ధర్నాతో నీట్ నిరసనల వ్యవహారం మరోసారి జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# సీఎం వచ్చాక మాట్లాడతా

**తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తా**
**క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చా**
**మంత్రి కొండా సురేఖ**



**హైదరాబాద్, మహా :** తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ జారీ చేసిన షోకాజ్ నోటీసుపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ మరోసారి స్పందించారు. ఈ విషయంపై తాను చెప్పాల్సింది ఇప్పటికే క్రమశిక్షణ కమిటీకి వివరించానని, ప్రస్తుతం మీడియా ముందు మాట్లాడేదేమీ లేదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత అన్ని విషయాలపై స్పందిస్తానని ఆమె తెలిపారు. వరంగల్ జిల్లా గీసుకొండలో మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేసిన విమర్శలపై పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే క్రమశిక్షణ కమిటీ కొండా సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనిపై సురేఖ ఇప్పటికే కమిటీకి లిఖితపూర్వక వివరణ ఇచ్చారు. తన కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని, వాటికి తనను బాధ్యురాలిని చేయవద్దని ఆమె ఆ లేఖలో కోరినట్లు సమాచారం. అయితే, ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అంతర్గత వర్గాల్లో ఈ అంశంపై విస్తృత చర్చ జరుగుతోంది. కేవలం నోటీసులతోనే సరిపెట్టకుండా, క్రమశిక్షణా చర్యలు మరింత కఠినంగా ఉండే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీఎల్పీలో బేటీ అయి మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలని, లేకపోతే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి వచ్చిన తర్వాత ఈ వివాదంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఎమ్మెల్యేలకు ఉచిత కార్ల ఆఫర్

**తిరస్కరించిన డీఎంకే**

**చెన్నై, మహా :** తమిళనాడు రాజకీయాల్లో ఉచిత వాహనాల పంపిణీ అంశం తీవ్ర దుమారం రేపుతోంది. రాష్ట్రంలోని శాసనసభ్యులందరికీ ఉచితంగా అధికారిక వాహనాలు అందజేస్తామని ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రకటించిన కొన్ని రోజులకే, ప్రధాన ప్రతిపక్షమైన డీఎంకే ఈ ఆఫర్‌ను తీవ్రంగా వ్యతిరేకించింది. రాష్ట్రం తీవ్ర ఆర్థిక లోటు, అప్పుల్లో కూరుకుపోయిన వేళ ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయడం తగదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంపై తమిళనాడు శాసనసభలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. శాసనసభ ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ అసెంబ్లీలో మాట్లాడుతూ, డీఎంకేకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు ఎవరూ ఈ ఉచిత కార్లను తీసుకోకూడదని నిర్ణయించినట్లు వెల్లడించారు. "టీవీకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే రాష్ట్రం తీవ్ర అప్పుల్లో ఉందని చెబుతోంది. అలాంటప్పుడు ఇలాంటి ఉచిత ఆఫర్లు ఇవ్వడం సరైంది కాదు. ఎమ్మెల్యేలకు కార్లు ఇచ్చే ముందు వారి ఎన్నికల అఫిడవిట్లను పరిశీలించాలి. వారికి ఇప్పటికే సొంత కార్లు ఉన్నాయా లేదా, వారి ఆర్థిక పరిస్థితి ఏమిటనేది తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి" అని ఉదయనిధి డిమాండ్ చేశారు. ఉచితాలను వ్యతిరేకిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజాధనంతో విలాసాలకు స్వస్తి పలకాలని ఎండగట్టారు.

**సమానత్వంతోనే నిర్ణయం: టీవీకే సమర్థన**
డీఎంకే విమర్శలపై టీవీకే మంత్రి అధవ్ అర్జున ఘాటుగా స్పందించారు. శాసనసభ్యులందరినీ సమానంగా చూడాలనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వీసీకే, కమ్యూనిస్ట్ పార్టీల వంటి చిన్న పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యేల ఆర్థిక పరిస్థితి అంతగా బాగులేదని, నియోజకవర్గాల్లో పర్యటించడానికి కార్లు విలాసం కాదని, అదొక ప్రాథమిక అవసరమని వివరించారు. ఇదే క్రమంలో ఉదయనిధి స్టాలిన్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ, "మూడు బంగ్లాలు ఉన్నప్పటికీ ఆయన ఎందుకు ప్రభుత్వ బంగ్లాలో ఉంటున్నారు?" అని ప్రశ్నించారు. దీనిపై సీనియర్ డీఎంకే నేత కె.ఎన్. నెహ్రూ జోక్యం చేసుకుని, కేబినెట్ హోదా ఉన్న ప్రతిపక్ష నేత అధికారిక నివాసంలో ఉండటం నియమబద్ధమేనని స్పష్టం చేశారు.



# సీఎం అమెరికా పర్యటన రద్దు వెనుక బీజేపీ కుట్ర

**ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు**

**హైదరాబాద్, మహా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం వెనుక బీజేపీ నేతల కుట్రలు ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనే "వికసిత్ భారత్" లో తెలంగాణ రాష్ట్రం ఉండొద్దనే కుట్రలు ఉన్నాయని తమకు అర్థం అవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్న తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని విహెచ్ ఆరోపించారు. మెజారిటీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జనాభా దామాషాలో న్యాయం జరగాలన్న రాహుల్ గాంధీ లక్ష్యం కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కేంద్రం చేపట్టే జనగణన గణాంకాల్లో ఓబీసీ జనాభా లెక్కలు చూపకుండా బీజేపీ మోకాలడ్డుతుందని విహెచ్ విమర్శించారు. సీడబ్ల్యూసీలో నిర్ణయం తీసుకున్న ప్రకారం ఈ నెల 25వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓబీసీ మహాసభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



# ఎంపీ లింగమనేని కుమారుడు సంజూష్ అరెస్ట్

**రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న ఆరోపణలను ఖండించిన అధికారులు**

**హైదరాబాద్, మహా :** మాదాపూర్‌లో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం కేసులో జనసేన ఎంపీ లింగమనేని రమేశ్ కుమారుడు లింగమనేని సంజూష్ (21)ను ఇంకా అరెస్టు చేయకపోవడంపై సైబరాబాద్ పోలీసులు వివరణ ఇచ్చారు. తాము నిబంధనల ప్రకారమే వ్యవహరించామని, ఈ విషయంలో ఎవరి పలుకుబడికి లొంగలేదని వారు స్పష్టం చేశారు. ఆగస్టు 16న మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ సమీపంలో రోడ్డు దాటుతున్న భారతి ముఖి (26) అనే యువతిని సంజూష్ నడుపుతున్న ఆస్టన్ మార్టిన్ కారు అతివేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతురాలు భారతి ఒక లైఫ్‌స్టైల్ స్టోర్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 106(1) (నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవించడం) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో గరిష్ట శిక్ష ఐదేళ్లు మాత్రమేనని, ఏడేళ్లలోపు శిక్ష పడే నేరాల్లో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదని సైబరాబాద్ డీసీపీ రితిరాజ్ తెలిపారు. సుప్రీంకోర్టు "అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్" కేసులో ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 35 కింద నిందితుడికి నోటీసులు జారీ చేసినట్లు వివరించారు. దర్యాప్తునకు సహకరించాలని ఆ నోటీసులో పేర్కొన్నట్లు వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే సంజూష్‌ను అదుపులోకి తీసుకుని ఆల్కహాల్, డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా ఫలితాలు నెగటివ్‌గా వచ్చాయని, తదుపరి నిర్ధారణ కోసం రక్త నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుడి రాజకీయ నేపథ్యం కారణంగానే పోలీసులు అరెస్ట్ చేయలేదని వస్తున్న ఆరోపణలను పోలీసులు ఖండించారు. అవి కేవలం నిరాధారమైన ఆరోపణలని కొట్టిపారేశారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, ఫోరెన్సిక్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నివేదికలు అందిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనల మేరకు అవసరమైతే అరెస్ట్ చేసే అంశాన్ని పరిశీలిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## జనసేన తెలంగాణ అధికార ప్రతినిధిగా గడల

- గతంలో తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గా పని చేసిన గడల శ్రీనివాస్
- కీలక పదవిని అప్పగించిన పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు తెలిపిన శ్రీనివాస్
- పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని వెల్లడి



**హైదరాబాద్, మహా :** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ నాయకత్వం అధికారిక ప్రకటన చేసింది. ఈ నియామకంపై శ్రీనివాసరావు స్పందిస్తూ... తనపై ప్రత్యేక నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను ఎంతో వినమ్రతతో, నిబద్ధతతో స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ప్రజా సమస్యలపై జనసేన వైఖరిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజాసేవే తన ప్రథమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణకు, బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూ, క్షేత్రస్థాయి ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి.. పార్టీకిప్రజలకు మధ్య బలమైన వారధిగా నిలుస్తానని చెప్పారు. ఈ నియామకానికి సహకరించిన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరికి, సీనియర్ నాయకత్వానికి, తనకు అండగా నిలుస్తున్న జనసైనికులు, వీర మహిళలు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## కబ్జాకోరులకు మల్కాజ్‌గిరి సీపీ షాక్

- వృద్ధురాలికి దక్కిన రూ.40 కోట్ల భూమి
- మల్కాజ్‌గిరి సీపీ సుమతిని ఆశ్రయించిన వృద్ధురాలు
- రాజకీయ ఒత్తిళ్లను కాదని వృద్ధురాలికి న్యాయం చేసిన సీపీ
- భూ కబ్జాకు యత్నించిన వారిపై చర్యలకు పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్, మహా :** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో 80 ఏళ్ల ఓ వృద్ధురాలు భూకబ్జాదారుల చెర నుంచి తన రూ. 40 కోట్ల విలువైన ఆస్తిని దక్కించుకున్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి చొరవతో ఆమెకు సకాలంలో న్యాయం చేకూరింది. రాజకీయ ఒత్తిళ్లను సైతం లెక్కచేయకుండా నిందితులపై కఠినంగా వ్యవహరించి, వృద్ధురాలికి బాసటగా నిలిచిన సీపీపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన సదరు మహిళకు సుమారు రూ. 40 కోట్ల విలువైన ఖాళీ స్థలం ఉంది. దశాబ్దాలుగా ఆ భూమి ఆమె స్వాధీనంలోనే ఉన్నప్పటికీ, ఇటీవల కొందరు భూకబ్జాదారులు ఆ ఆస్తిపై కన్నేశారు. అక్రమంగా స్థలంలోకి చొరబడి, అది తమదేనంటూ సదరు వృద్ధురాలిని భయభ్రాంతులకు గురిచేశారు. ఈ క్రమంలో బాధిత మహిళ ధైర్యంతో మల్కాజ్‌గిరి సీపీ సుమతిని ఆశ్రయించారు. తన భూమికి సంబంధించిన అన్ని దస్తావేజులను సమర్పించి, న్యాయం చేయాలని అభ్యర్థించారు. వృద్ధురాలి ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన సీపీ సమగ్ర విచారణకు ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఆ భూమి బాధితురాలిదేనని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే, ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధుల ద్వారా కబ్జాదారులు ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. అయినప్పటికీ సీపీ ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా, ఆ స్థలం తమదేనని వాదిస్తున్న వారిని పిలిపించి ఆధారాలు సమర్పించాలని ఆదేశించారు. వారు సరైన పత్రాలను చూపలేకపోవడంతో, ఆ భూమి వృద్ధురాలిదేనని అధికారులు తుది నిర్ధారణకు వచ్చారు. కోట్లాది రూపాయల విలువైన తన ఆస్తి తిరిగి దక్కడంతో ఆ వృద్ధురాలు హర్షం వ్యక్తం చేశారు. సీపీ సుమతి ప్రదర్శించిన చొరవను, వృత్తిపరమైన నిబద్ధతను స్థానికులు కొనియాడుతున్నారు. భూకబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## ఉచిత పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

- ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పెరుగుతోంది
- పన్నుల ఆదాయాన్ని ఉచితాలకు వినియోగించడం సరికాదు



**హైదరాబాద్, మహా:** సంక్షేమ పథకాల పేరుతో ఉచిత ప్రయోజనాలు అందించడం వల్ల ప్రభుత్వ ఖజానాపై పడుతున్న ఆర్థిక భారంపై తెలంగాణ హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. పింఛన్లు, ఇతర ప్రయోజనాల చెల్లింపులు జరగడం లేదంటూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు సైతం న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారని పేర్కొంది. ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో న్యాయస్థానాలు నేరుగా జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసినప్పటికీ.. పన్నుల రూపంలో సమకూరే ఆదాయాన్ని ఉచిత పథకాలకు మళ్లించడం సరైన విధానం కాదని వ్యాఖ్యానించింది.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చట్టబద్ధతను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. జస్టిస్ ఎన్.వి. శ్రవణ్‌కుమార్ ఈ పిటిషన్‌ను విచారించారు.

**అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తారా?**

ప్రభుత్వం అప్పులు చేసి సంక్షేమ పథకాలను కొనసాగించాలని భావిస్తోందా? అని ధర్మాసనం ప్రశ్నించింది. వివిధ చెల్లింపులకు నిధుల కొరత ఉందని గతంలో కోర్టుకు హాజరైన అధికారులు పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసింది.ప్రభుత్వ రంగ సంస్థలను సమర్థంగా నిర్వహించి వాటిని లాభదాయకంగా మార్చగలిగితే, ఆ ఆదాయాన్ని సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించే అవకాశం ఉంటుందని న్యాయస్థానం సూచించింది. తాము ఏ రాజకీయ పార్టీని, ప్రభుత్వ విధానాన్ని విమర్శించడం లేదని స్పష్టం చేసింది. 2014 నుంచి కల్యాణలక్ష్మి పథకంపై చేసిన వ్యయం, ఆర్థిక ప్రభావానికి సంబంధించిన వివరాలను మాత్రమే కోరుతున్నామని పేర్కొంది.

**బాల్య వివాహాల నిర్మూలన కోసమే..**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను బాల్య వివాహాలను అరికట్టే లక్ష్యంతో అమలు చేస్తున్నామని ప్రభుత్వ తరఫు అదనపు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ ధర్మాసనానికి వివరించారు. ఈ పథకాలకు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.ఇతర రాష్ట్రాల్లోనూ ఇదే తరహా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. బడ్జెట్ కేటాయింపులకు శాసనసభ ఆమోదం ఉంటుందని, ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

**2014 నుంచి వ్యయ వివరాలు ఇవ్వాలి**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి జారీ చేసిన ఎనిమిది ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ వ్యక్తిగత హోదాలో పిటిషన్ దాఖలు చేశారు. చట్టపరమైన అనుమతి లేకుండా ప్రభుత్వ సమీకృత నిధి నుంచి డబ్బులు ఖర్చు చేయడం సరికాదని ఆయన తరఫు న్యాయవాది వాదించారు.పథకాల అమలుకు కేవలం ప్రభుత్వ ఉత్తర్వులు, ఆర్థిక శాఖ అనుమతులు సరిపోతాయా? వాటికి చట్టపరమైన ఆధారం ఏమిటి? అని ధర్మాసనం ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వం సమగ్ర వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

**పూర్తి వాదనల తర్వాతే నిర్ణయం**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై ఉన్న మధ్యంతర నిలుపుదల ఉత్తర్వులను ఎత్తివేయాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోరారు. అయితే పూర్తి వాదనలు విన్న తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.ఉచిత పథకాల అమలు, ప్రభుత్వ ఆర్థిక స్థితి, ప్రజాధనం వినియోగం, సంక్షేమ పథకాలకు చట్టపరమైన ఆధారం వంటి అంశాలపై హైకోర్టు చేసిన తాజా వ్యాఖ్యలు రాష్ట్ర ఆర్థిక విధానాలపై మరోసారి విస్తృత చర్చకు దారితీశాయి.

**సమగ్ర వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలి**

ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో పూర్తి వివరాలు లేవని హైకోర్టు తప్పుపట్టింది. అందులో రాజ్యాంగంలోని 162వ అధికరణను ఎందుకు ప్రస్తావించారని ప్రశ్నించింది. సంబంధం లేని అధికరణను పొరపాటున అఫిడవిట్‌లో చేర్చినట్లు ప్రభుత్వ తరఫు న్యాయవాది అంగీకరించారు.దీంతో తప్పులను సరిదిద్ది, పథకాల అమలుకు సంబంధించిన చట్టపరమైన ప్రాతిపదిక, ఆర్థిక వివరాలు, నిధుల కేటాయింపులు, ఇప్పటివరకు చేసిన వ్యయం తదితర అంశాలను సమగ్రంగా పొందుపరుస్తూ కొత్త కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ తర్వాతే తదుపరి వాదనలు వింటామని స్పష్టం చేసింది.

## అమృత్ భారత్ స్టేషన్ల పనులు వేగవంతం చేయాలి

**సికింద్రాబాద్, మహా :** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని పార్లమెంట్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులను కోరారు. కొత్త రైళ్లను ప్రవేశపెట్టడంతో పాటు ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకు అదనపు నిలుపుదలలు కల్పించాలని, అవసరమైన మార్గాల్లో రైళ్లను పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దక్షిణ మధ్య రైల్వే పరిధి పార్లమెంట్ సభ్యులతో సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సమన్వయ సమావేశం జరిగింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డితో పాటు 15 మంది పార్లమెంట్ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. రైల్వే ప్రాజెక్టుల పురోగతి, ప్రయాణికుల సౌకర్యాలు, కొత్త రైలు మార్గాలు, రహదారి పైవంతెనలు, కింది వంతెనలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

**కొత్త రైళ్లు.. అదనపు నిలుపుదలలు**

ప్రాంతాల వారీగా ప్రయాణికుల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని కొత్త రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీలు కోరారు. ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు అవసరమైన ప్రాంతాల్లో అదనపు నిలుపుదలలు కల్పించాలని, మరికొన్ని రైళ్లను పొడిగించాలని సూచించారు.

## 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టు ఊరట

**ఢిల్లీ, మహా:** 37 ఏళ్ల నాటి హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన 105 ఏళ్ల రసిక్ చంద్ర మొండల్‌కు సుప్రీంకోర్టు భారీ ఊరట కల్పించింది. వయసు, సుదీర్ఘ న్యాయపోరాటాన్ని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. ఆయనకు విధించిన జీవిత ఖైదులో మిగిలిన శిక్షను రద్దు చేసింది. దీంతో మొండల్‌కు జీవిత ఖైదు నుంచి విముక్తి లభించింది.

## నా టార్గెట్ కాంగ్రెస్ కాదు.. రేవంత్ రెడ్డి

- మరోసారి కొండా సుస్మిత సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ అన్నా, ఆ పార్టీ నేతలన్నా తనకు అభిమానమని వ్యాఖ్య
- సీఎం కుటుంబసభ్యుసలపై అవినీతి ఆరోపణలున్నాయని వెల్లడి
- సీఎం సోదరుడి కంపనీకి రూ. 200 కోట్ల భూమిని కట్టబెట్టారని ఆరోపణ

**హైదరాబాద్, మహా :** సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కొండా సుస్మిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన టార్గెట్ కాంగ్రెస్ పార్టీ కాదని పేర్కొన్న కొండా సుస్మిత.. రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబమేనని స్పష్టం చేశారు. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి కాంగ్రెస్ అగ్రనేతలంటే తనకు గౌరవం ఉందని తెలిపారు. సీఎం కుటుంబ అవినీతి ఆరోపణలను బయటపెడతానని మరోసారి హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై గతంలో చేసిన వ్యాఖ్యలకు తాజాగా మరోసారి వివరణ ఇచ్చిన కొండా సుస్మిత .. తన టార్గెట్ కాంగ్రెస్ కాదని.. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ఫ్యామిలీ మాత్రమేనని తేల్చి చెప్పారు. దీంతో ఈ వ్యవహారంలో ఇప్పటికే వేడెక్కిన తెలంగాణ కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. కాంగ్రెస్ అగ్రనేతలపై తనకు గౌరవం ఉందని పేర్కొన్న కొండా సుస్మిత.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌లను తాను గౌరవిస్తానని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్‌ను విమర్శించలేదని.. కేవలం సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబంపై మాత్రమే ప్రశ్నలు లేవనెత్తానని తెలిపారు.తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన కొండా సుస్మిత.. కాంగ్రెస్ పార్టీపై తనకు ఎలాంటి వ్యతిరేకత లేదని తేల్చిచెప్పారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సోదరులపై అవినీతి, అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నాయని.. వాటినే తాను ప్రశ్నిస్తున్నానని పేర్కొన్నారు. తనపై కౌంటర్ వ్యాఖ్యలు చేయడానికి ప్రయత్నిస్తే మరిన్ని అంశాలను బయటపెడతానని తీవ్ర హెచ్చరికలు చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల సీటు రేవూరి ప్రకాష్ రెడ్డికే అని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై కొండా సుస్మిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి తాను పోటీ చేయడం ఖాయమని ప్రకటించారు.ఎన్నికల్లో అభ్యర్థులను నిర్ణయించేందుకు పార్టీ హైకమాండ్ ఉన్నప్పుడు.. ముఖ్యమంత్రి ఒక్కరే 2 ఏళ్ల ముందుగానే అభ్యర్థిని ఎలా ప్రకటిస్తారని కొండా సుస్మిత ప్రశ్నించారు. అవసరమైతే పరకాల నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కూడా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడికి చెందిన ఒక కంపెనీకి సుమారు రూ.200 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారంటూ కొండా సుస్మిత మరోసారి సంచలన ఆరోపణలకు తెరతీశారు. ఈ అంశంతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబానికి సంబంధించిన మరిన్ని అవినీతి, అక్రమాలను బయట పెడతానని ఆమె చేసిన హెచ్చరికలు సంచలనం రేపుతున్నాయి. మరోవైపు.. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దు వ్యవహారం కూడా ఈ వివాదం మధ్య తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అమెరికా పర్యటనకు కేంద్ర విదేశాంగ శాఖ రాజకీయ అనుమతి నిరాకరించడంతో ఆగస్టు 23వ తేదీన రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు తిరిగి రానున్నట్లు తెలుస్తోంది. అయితే ముఖ్యమంత్రి తిరిగి వచ్చిన తర్వాత కొండా సురేఖ, కొండా సుస్మిత వ్యవహారంపై పార్టీ పరంగా కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది.

## వెండితెర 'షావుకారు' జానకి ఇకలేరు.

**హైదరాబాద్, మహా :** భారతీయ చిత్రసీమలో తనదైన విలక్షణ నటనతో చెరగని ముద్ర వేసిన ప్రముఖ సీనియర్ నటి 'షావుకారు' జానకి ఇక లేరు. 94 ఏళ్ల వయసులో చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె కన్నుమూశారు. ఏడు దశాబ్దాలకు పైగా సాగిన సినీ ప్రస్థానంలో దాదాపు 400 చిత్రాల్లో నటించిన జానకి.. కథానాయికగా, సహాయ నటిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా విభిన్న పాత్రల్లో ప్రేక్షకులను మెప్పించారు. ఆమె మృతి తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

**తొలి చిత్రంతోనే ఇంటిపేరుగా 'షావుకారు'**

1931 డిసెంబరు 12న రాజమండ్రిలో శంకరమంచి వెంకోజీరావు, శచీదేవి దంపతులకు జానకి జన్మించారు. చిన్ననాటి నుంచే కళలపై ఆసక్తి పెంచుకున్న ఆమె 11 ఏళ్ల వయసులోనే రేడియో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత సినిమాల్లోకి ప్రవేశించి అంచెలంచెలుగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.1949లో 'రక్షరేఖ' చిత్రంతో వెండితెరకు పరిచయమైనా.. 1950లో ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో తెరకెక్కిన 'షావుకారు' చిత్రం ఆమె సినీ జీవితాన్ని మలుపుతిప్పింది. అందులో 'సుబ్బులు' పాత్రలో ఆమె చూపిన సహజ నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆ సినిమా పేరే ఆమెకు శాశ్వతంగా ఇంటిపేరుగా మారింది. అదే సమయంలో నందమూరి తారకరామారావు కథానాయకుడిగా, జానకి కథానాయికగా చేసిన తొలి చిత్రం కూడా ఇదే కావడం విశేషం.

**ఐదు భాషల్లో.. వందలాది పాత్రల్లో**

తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో కలిపి దాదాపు 385కి పైగా చిత్రాల్లో నటించిన జానకి.. 200కు పైగా సినిమాల్లో కథానాయికగా కనిపించారు. ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వరరావు, ఎంజీఆర్, శివాజీ గణేశన్, డాక్టర్ రాజ్‌కుమార్ వంటి అగ్ర కథానాయకులతో కలిసి నటించి తన ప్రత్యేకతను చాటుకున్నారు.నటిగా ఆమె ప్రస్థానంలో మరో అరుదైన ఘనత కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రులు ఎంజీఆర్, జయలలిత, కరుణానిధిలతో కలిసి నటించిన కథానాయికగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు లభించింది.

**కథానాయిక నుంచి క్యారెక్టర్ నటిగా..**

1970ల మధ్యకాలం తర్వాత కథానాయిక పాత్రలకు దూరమై సహాయ, కీలక పాత్రల్లో రాణించారు. వయసుకు తగిన పాత్రలను ఎంచుకుంటూనే తన నటనా వైవిధ్యాన్ని కొనసాగించారు. 'సంసారం ఒక చదరంగం' చిత్రంలోని చిలకమ్మ పాత్ర ఆమెకు విశేష ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఈ చిత్రానికి గాను ఆమె నంది పురస్కారాన్ని అందుకున్నారు.'రోజులు మారాయి', 'మంచి మనసులు', 'డాక్టర్ చక్రవర్తి', 'గీతాంజలి', 'తాయారమ్మ బంగారమ్మ' తదితర చిత్రాల్లో ఆమె పోషించిన పాత్రలు ప్రేక్షకుల జ్ఞాపకాల్లో నిలిచిపోయాయి. వయసు పెరిగినా నటనకు దూరం కాకుండా చివరి దశ వరకు సినిమాల్లో కొనసాగారు. 2023లో విడుదలైన 'అన్నీ మంచి శకునములే' ఆమె చివరి చిత్రంగా నిలిచింది.

**పద్మశ్రీతో సహా ఎన్నో గౌరవాలు**

సినీ రంగానికి ఆమె చేసిన విశిష్ట సేవలకు అనేక పురస్కారాలు, సత్కారాలు లభించాయి. అరిజోనా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం 2022లో ఆమెను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.నటిగానే కాకుండా రేడియో వ్యాఖ్యాతగా, వ్యాపారవేత్తగా కూడా ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. బహుముఖ ప్రజ్ఞతో తెలుగు, తమిళ చిత్రసీమల్లో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్నారు.

**కళామతల్లి ఒడిలో శాశ్వతంగా..**

'షావుకారు' జానకి ప్రయాణం ఒక సాధారణ నటి ప్రస్థానం కాదు. కథానాయికగా వెలుగొందిన కాలం నుంచి తల్లిగా, అత్తగా, పెద్దమనిషిగా, భావోద్వేగభరితమైన పాత్రల్లో జీవించిన దశ వరకు.. ప్రతి తరంతోనూ ఆమెకు అనుబంధం ఏర్పడింది. తెరపై ఆమె పలికించిన సంభాషణలు, పండించిన హాస్యం, ఆవిష్కరించిన భావోద్వేగాలు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి. తెరపై 'షావుకారు'గా మొదలైన ఆ ప్రస్థానం.. పద్మశ్రీతో శిఖరాన్ని చేరి.. ఇప్పుడు జ్ఞాపకాల వెండితెరపై శాశ్వతంగా నిలిచిపోయింది

## కత్తిపూడిలో కల్తీ కాటు

- ప్రాణాలతో యథేచ్ఛగా చెలగాటం.
- పొద్దుతిరుగుడు నూనె ముసుగులో విడి నూనె.
- పల్లెలపై విషం చిమ్ముతున్న అక్రమార్కులు.
- మన్యవాసులే లక్ష్యంగా నకిలీ దందా.
- తుప్పు పట్టిన పీపాల్లో వంటనూనె.
- నిద్రమత్తులో ఆహార భద్రతా అధికారులు.



**కాకినాడ, మహా:** పచ్చని పల్లెల్లో కల్తీ భూతం పడగవిప్పుతోంది. అమాయక ప్రజల ఆరోగ్యమే పెట్టుబడిగా, అక్రమార్జనే ధ్యేయంగా కొందరు వ్యాపారులు పేట్రేగిపోతున్నారు. నాణ్యత లేని, అపరిశుభ్రమైన నూనెలను ప్రముఖ సంస్థల పేర్లతో విక్రయిస్తూ నిలువునా మోసం చేస్తున్నారు. కాకినాడ జిల్లా కత్తిపూడి కేంద్రంగా సాగుతున్న ఈ నకిలీ విడి నూనెల దందా ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. అధికారుల కళ్లుగప్పి పగటిపూటే రహదారి పక్కన డబ్బాల్లో నింపుతూ, మన్యపు ప్రాంతాలకు ఈ విషాన్ని సరఫరా చేస్తున్న ముఠా ఆగడాలు ఎట్టకేలకు వెలుగులోకి వచ్చాయి. ఈ కల్తీ దందా వెనుక ఉన్న అదృశ్య శక్తులు ఎవరు? అధికారుల పర్యవేక్షణ ఏమైంది? అన్న ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

**కత్తిపూడి కేంద్రంగా కల్తీ సామ్రాజ్యం.**

కాకినాడ జిల్లా కత్తిపూడి గ్రామంలోని శంఖవరం రహదారిపై ఉన్న ఆకాశ వంతెన వద్ద ప్రముఖ సమాచార సంస్థ కార్యాలయం పక్కన ఒక ప్రైవేటు వాణిజ్య సంస్థ ముసుగులో అనధికారిక కల్తీ సామ్రాజ్యం నడుస్తోంది. ఎలాంటి అనుమతులు, కనీస పరిశుభ్రత లేకుండా పగటిపూటే బహిరంగంగా విడి నూనెను డబ్బాల్లో నింపే దందా సాగుతోంది. గుర్తుతెలియని సరుకు రవాణా వాహనాల్లో రాత్రికి రాత్రే వచ్చే ఈ నాసిరకం నూనెను.. ఉదయం కాగానే పాత సీసాలు, పదిహేను కొలతల తుప్పు పట్టిన ఇనుప డబ్బాల్లో నింపుతూ.. ప్రముఖ సంస్థల నూనెగా మార్చేస్తున్నారు. ఈ నూనె ఏ కర్మాగారం నుంచి వస్తోంది, వాడి పారేసిన వ్యర్థ నూనెల ముఠాలతో వీరికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.

**పొద్దుతిరుగుడు నూనె ముసుగులో నాసిరకం నూనె విక్రయాలు.**

ఈ అక్రమ వ్యాపారులు ప్రజల కళ్లకు గంతలు కడుతున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది. డబ్బాలపై ఒక ప్రముఖ పేరుతో ఉన్న పేరుచీటీని అంటించి, లోపల మాత్రం అత్యంత నాసిరకమైన తాటి నూనె జాతికి చెందిన వంటనూనెను నింపుతున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, దీనిని నాణ్యమైన పొద్దుతిరుగుడు నూనెగా నమ్మిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని చిరు వ్యాపారులకు అంటగడుతున్నారు. తక్కువ ధరకే వస్తుండటంతో భోజనశాలలు, చిరుతిళ్ల దుకాణాలు, మిరపకాయ బజ్జీల బండ్ల నిర్వాహకులు ఈ నూనెను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా ఈ నూనెతో చేసిన పదార్థాలను తింటున్న సామాన్య ప్రజలు ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారు.

**మన్యవాసులే లక్ష్యంగా విష ప్రయోగం.**

కత్తిపూడిలో సిద్ధమవుతున్న ఈ కల్తీ నూనె కేవలం స్థానికంగానే కాకుండా, గుట్టుచప్పుడు కాకుండా మన్యపు ప్రాంతాలకు తరలిపోతోంది. రౌతులపూడి మరియు దాని పరిసర గిరిజన, మారుమూల గ్రామీణ ప్రాంతాలే లక్ష్యంగా ఈ ముఠా పావులు కదుపుతోంది. అక్కడ ఉండే అమాయక ప్రజలకు, చిరు వ్యాపారులకు మాయమాటలు చెప్పి ఈ కల్తీ నూనెను విక్రయిస్తున్నారు. ఇటువంటి వ్యర్థ మరియు కల్తీ నూనెలను వాడటం వల్ల కాలేయ, గుండె సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

**నిబంధనలు గాలికి.. అధికారుల పర్యవేక్షణ ఏది?**

భారతదేశ ఆహార భద్రతా ప్రమాణాల చట్టం ప్రకారం విడిగా అమ్మే వంటనూనెను ఇలా బహిరంగంగా డబ్బాల్లో నింపి విక్రయించడం చట్టరీత్యా నేరం. డబ్బాలపై ధర, గుర్తింపు సంఖ్య, తయారీ తేదీ వంటివి యంత్రాల ద్వారా ముద్రించి ఉండాలి. కానీ, ఇక్కడ విక్రయిస్తున్న డబ్బాలపై ఏకంగా కలాంతో చేతిరాతతో పద్నాలుగు కొలతల పరిమాణం అని రాసి ఉండటం వీరి బరితెగింపునకు అద్దం పడుతోంది. ముమ్మాటికీ ఇది ఆహార భద్రతా చట్టాల ఉల్లంఘనే అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**కఠిన చర్యలు తీసుకోవాల్సిందే!**

ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, కాసుల కక్కుర్తితో వ్యాపారం చేస్తున్న ఇటువంటి నకిలీ వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు, సామాజిక విశ్లేషకులు గట్టిగా కోరుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆహార భద్రతా అధికారుల ప్రత్యేక బృందాలతో కత్తిపూడిలోని సదరు కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించాలి. అక్కడ సిద్ధం చేస్తున్న నూనె నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపాలి. కల్తీ అని తేలితే కేవలం జరిమానాలు విధించి చేతులు దులుపుకోకుండా, బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చట్టాల కింద నేర నమోదు చేసి కారాగారానికి పంపాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇప్పుడైనా అధికారులు మేల్కొంటారో లేక కల్తీ దందాకు వత్తాసు పలుకుతారో వేచి చూడాలి!

## అమృత్ భారత్ స్టేషన్ల పనులు వేగవంతం చేయాలి

- కొత్త రైళ్లు.. అదనపు నిలుపుదలలు.
- రైల్వే ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేయాలి
- ఎంపీల డిమాండ్

సికింద్రాబాద్, మహా : దక్షిణ మధ్య రైల్వే పరిధిలో అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని పార్లమెంట్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులను కోరారు. కొత్త రైళ్లను ప్రవేశపెట్టడంతో పాటు ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకు అదనపు నిలుపుదలలు కల్పించాలని, అవసరమైన మార్గాల్లో రైళ్లను పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దక్షిణ మధ్య రైల్వే పరిధి పార్లమెంట్ సభ్యులతో సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సమన్వయ సమావేశం జరిగింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డితో పాటు 15 మంది పార్లమెంట్ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. రైల్వే ప్రాజెక్టుల పురోగతి, ప్రయాణికుల సౌకర్యాలు, కొత్త రైలు మార్గాలు, రహదారి పైవంతెనలు, కింది వంతెనలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

**కొత్త రైళ్లు.. అదనపు నిలుపుదలలు**

ప్రాంతాల వారీగా ప్రయాణికుల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని కొత్త రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీలు కోరారు. ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు అవసరమైన ప్రాంతాల్లో అదనపు నిలుపుదలలు కల్పించాలని, మరికొన్ని రైళ్లను పొడిగించాలని సూచించారు. ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

కొత్త రైల్వే మార్గాల నిర్మాణం, మార్గాల విస్తరణ, రహదారి పైవంతెనలు, కింది వంతెనల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న జాప్యాన్ని తొలగించాలని ఎంపీలు కోరారు. ముఖ్యంగా కొవిడ్ అనంతరం నిలిచిపోయిన పనులను తిరిగి వేగవంతం చేయాలని సూచించారు.

**కాజీపేటలో రైల్వే డివిజన్‌కు డిమాండ్**

కాజీపేటలో ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని అన్ని పార్టీల ఎంపీలు కలిసి కోరినట్లు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతంలో కొత్త రైల్వే మార్గాల నిర్మాణానికి సంబంధించిన అంశాలను రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు బీజేపీ ఎంపీ డీకే అరుణ తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపాదిత వేగవంతమైన రైలు మార్గాలపై వస్తున్న ప్రచారాన్ని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ రఘునందన్‌రావు చెప్పారు.ఈదుల నాగులపల్లి ప్రాంతంలో టెర్మినల్, రైల్వే అనుసంధానం, కొత్త రైలు మార్గాలను అభివృద్ధి చేయాలని కూడా ఆయన కోరారు.

**భద్రాచలానికి నేరుగా రైలు మార్గం**

భద్రాచలానికి ఇప్పటికీ సరైన రైల్వే అనుసంధానం లేకపోవడంపై ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. వందేళ్ల చరిత్ర ఉన్న భద్రాచలానికి కొత్తగూడెం మార్గంలో ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్ పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూర్చడం లేదన్నారు. పాండురంగాపురం నుంచి భద్రాచలానికి రైల్వే అనుసంధానం కల్పించాలని, గాజులమడుగు నుంచి నేరుగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. భద్రాచలంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే ఐదు రాష్ట్రాలకు రవాణా అనుసంధానం మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని ఆదివాసీలు, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు కూడా రైల్వే మార్గం ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు.

**రూ.24,210 కోట్లతో పనులు**

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రూ.24,210.179 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 1,481 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే మార్గాలు, మార్గాల రెట్టింపు, మూడింతలు చేసే పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ తెలిపారు.

స్టేషన్ల అభివృద్ధి, రైళ్లలో పరిశుభ్రత, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల తదితర అంశాలపై ఎంపీలకు ఆయన వివరించారు. సమావేశంలో ఎంపీలు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైల్వే మౌలిక వసతుల విస్తరణతో పాటు పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా రైళ్ల సంఖ్య, నిలుపుదలలు, అనుసంధాన మార్గాలను పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీలు స్పష్టం చేశారు.

ANN తెలుగు
మహా పత్రిక
శనివారం, హైదరాబాద్
22-08-2026

మహా ప్రత్యేకం



ఇండియన్ సినిమాకు..

# మెగాస్టార్ చిరంజీవి @ 71

## తెలుగురాష్ట్రాల్లో రక్తదానాలు.. అన్నదాన కార్యక్రమాలు.. సేవలు



మెగాస్టార్ చిరంజీవితెలుగు సినిమా చరిత్రలో ఆయన ఒక యుగం. ఆయన చూడని రికార్డులు లేవు, రివార్డులు లేవు, స్టార్‌డమ్ లేదు. 25 ఏళ్ళకు పైగా టాలీవుడ్‌ని ఏకచత్రాధిపత్యంగా ఏలిన ఏకైక హీరో ఆయనే. ఏడు పదులు వయస్సు వచ్చినప్పటికీ ఏమాత్రం క్రేజ్ తగ్గని నిజమైన మెగాస్టార్ చిరంజీవి. మన శంకర వరప్రసాద్ తో తన స్టామినాను మరోసారి చాటిచెప్పిన చిరు.. ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. 71లో కూడా.. యువతతో పోటీపడే డ్యాన్స్ లు, గ్రేస్, నటన నిరంతర శ్రమతో.. నిరంతర స్ఫూర్తిగా కీర్తిగా నిలుస్తున్నారు.

### చిరంజీవి సినిమా అంటే పండుగ

. అప్పట్లో "చిరంజీవి సినిమా అంటే పండగ". 80, 90వ దశకంలో చిరంజీవి అంటే ఒక భావోద్వేగం. ఫ్యాన్స్ కు పూనకాలు వచ్చేవి. ఆ స్థాయిలో థియేటర్లు జనసంద్రమయ్యేవి. థియేటర్ ముందు క్యూ లైన్లు, చొక్కాలు చించుకుని మరీ టికెట్లు కొనేవారు.థియేటర్ లోపల జాతర కనిపించేది. తెరపై "చిరు" కనిపించగానే పేపర్లు, పూలు, కాయిన్లు ఎగిరేవి. విజిల్స్, ఈలతో థియేటర్లు దద్దరిల్లిపోయేవి. ఈ క్రమంలోనే ఆయన మెగాస్టార్ అయ్యారు. అటు సినిమా ఇండస్ట్రీలో ఇటు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆ స్థాయిలో 25 ఏళ్ల పాటు టాలీవుడ్ ను ఏలారు చిరంజీవి. బాలక్రిష్ణ, నాగార్జున, వెంకటేశ్ లాంటి అగ్రహీరోలున్నా... వారిని దాటి తన ప్రత్యేకతను నిలుపుకున్నారు.

### బ్రేక్ డ్యాన్స్ తో స్క్రీన్ ను ఊపేసిన స్టార్

ఇండియన్ తెరపై బ్రేక్ డ్యాన్స్ ని పరిచయం చేసిన హీరో చిరంజీవి. ఆయన స్టెప్పులు చూసి కోట్లాది మంది కుర్రాళ్లు డ్యాన్స్ నేర్చుకున్నారు. కమర్షియల్ లెక్కలను తిరగరాసి... మాస్, క్లాస్, ఫ్యామిలీ అన్ని వర్గాలను థియేటర్ కి రప్పించిన ఫార్ములా ఆయనే కనిపెట్టారు. అందుకే చిరు సినిమా టైటిల్ అనౌన్స్ అయితే చాలు.. జనంలోకి వెళ్లిపోయేది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలంటే రికార్డులు బద్దలయ్యేవి. ఎన్నో రికార్డులను తిరగరాశారు మెగాస్టార్. చిన్నా పెద్దా లేకుండా అందర్నీ సినిమాలో మునిగేలా చేసిన సినీ హీరో ఆయనే. అసలు సినిమా ఇండస్ట్రీకి వద్దాం అనే ఆలోచన అప్పటి కుర్రాళ్లలో కలిగించిన హీరో మెగాస్టార్ చిరంజీవి. ఇప్పటి తరంలో ఎంతోమంది హీరోలకు ఆదర్శం మెగాస్టారే నంటే అతిశయోక్తి కాదు.

### పద్మభూషణుడు

మెగాస్టార్ చిరంజీవి అసలు పేరు కొణిదెల శివశంకర వరప్రసాద్. ఆగస్టు 22, 1955న జన్మించారు. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో కొనసాగుతూ వస్తున్నారు. తనదైన నటన, డాన్సులు, ఫైట్లు, పంచు డైలాగులతో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 'మెగాస్టార్'గా స్థానాన్ని సొంతం చేసుకున్నారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు మెగాస్టార్. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ ఓ సాధారణ యువకుడు.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తనదైన ముద్ర వేశారు. మెగాస్టార్ గా ఎదిగారు. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం నుంచి పద్మభూషణ్ పురస్కారాన్ని కూడా చిరంజీవి అందుకున్నారు. తన సుదీర్ఘమైన కెరీర్ లో ఎన్నో అవార్డులను కూడా చిరు అందుకున్నారు. 1987లో స్వయం కృషి సినిమా, 1992లో ఆపద్బాంధవుడు, 2002లో ఇంద్ర సినిమాలకు గాను చిరంజీవి ఉత్తమ నటుడిగా నంది అవార్డులను అందుకున్నారు. అలాగే శుభలేఖ, విజేత, ఆపద్బాంధవుడు, ముఠామేస్త్రి, స్నేహంకోసం, ఇంద్ర, శంకర్ దాదా ఎంబీబీఎస్ చిత్రాలకు గాను చిరంజీవి ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డులను అందుకున్నారు. 2006లో సౌత్ ఫర్ హానరరీ లెజెండరీ యాక్టింగ్ కెరీర్ పేరిట చిరంజీవి స్పెషల్ అవార్డును ఫిలింఫేర్ అవార్డుల్లో భాగంగా అందుకున్నారు. అంతే కాకుండా 2010లో ఆయనకు ఫిలింఫేర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు దక్కింది. తెలుగు సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆయనకు 2016లో రఘుపతి వెంకయ్య అవార్డు లభించింది. 2006లో చిరంజీవికి ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. అంతేకాకుండా 1987లో దక్షిణ భారతదేశం నుంచి ప్రఖ్యాత ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవానికి హాజరైన ఏకైక నటుడు చిరంజీవి కావడం విశేషం.

### సేవా స్ఫూర్తి.. భావితరాలకు దిక్సూచి

ఓవైపు సినిమాలు చేస్తూనే సేవా కార్యక్రమాలు కూడా మొదలుపెట్టారు చిరంజీవి. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదాన, నేత్రదాన ఉద్యమాలను విస్తృతంగా నిర్వహించారు. ఎంతో మంది ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించారు. ఇంకా పోషిస్తూనే ఉన్నారు. మధ్యలో సినిమాలకు బ్రేక్ ఇచ్చి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు చిరంజీవి. 2009 ఎన్నికలకు ముందు ప్రజారాజ్యం పార్టీని ఏర్పాటు చేశారు. ఆశించిన స్థాయిలో కాకపోయినా ఆ ఎన్నికల్లో పీఆర్పీ 18 సీట్లను గెలుచుకుంది. కానీ ఎందుకనో చిరంజీవి అక్కడ ఇమడలేకపోయారు. ఈ క్రమంలోనే పీఆర్పీని కాంగ్రెస్ లోకి విలీనం చేశారు. తర్వాత రాజ్యసభకు ఎన్నికై.. మన్మోహన్ సింగ్ హయాంలో కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఒకవేళ కాంగ్రెస్ లో విలీనం చేయకుండా ప్రజారాజ్యం పార్టీ అలాగే ఉండిఉంటే.. పరిస్థితి వేరేగా ఉండేదని ఇప్పటికీ విశ్లేషకులు గుర్తుచేస్తుంటారు. రాష్ట్ర విభజన సమయంలో పీఆర్పీ ఉంటే.. ఏపీ రాజకీయం వేరేలా ఉండేదని చెబుతుంటారు. రాష్ట్ర విభజన తర్వాత చిరు మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఖైదీ నెం.150, సైరా నరసింహారెడ్డి, ఆచార్య, గాడ్ ఫాదర్, వాల్తేరు వీరయ్య, భోళా శంకర్ లాంటి సినిమాలతో మళ్లీ చిరు సందడి చేశారు. వీటిల్లో కొన్ని హిట్, మరికొన్ని ఫ్లాప్ అయినా ఆయన క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ముఖ్యంగా "వాల్తేరు వీరయ్య" చిరులోని కమర్షియల్ స్టామినాను, స్టైల్ ను, స్వాగ్ ను ప్రపంచానికి మరోసారి గుర్తు చేసింది. ఈ వయసులోనూ ఆయనలో ఎనర్జీ ఏమాత్రం తగ్గలేదు. తాజాగా మన శంకర వరప్రసాద్ తో సూపర్ హిట్ ఇచ్చారాయన. త్వరలోనే మరో సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు.

### అదే జోష్

ఈ వయస్సులోనూ చిరంజీవిలో జోష్ ఏమాత్రం తగ్గలేదు. ఇప్పటి యూత్ హీరోలకు ఏమాత్రం తీసిపోకుండా... ఫిజిక్ ను మెయింటెయిన్ చేస్తున్నారాయన. దానికి తగ్గట్లే ఆయన డైట్ ఉంటుందని చెబుతారు. అంతెందుకు ఆయన కుటుంబంలోనే రాంచరణ్, బన్నీ, వరుణ్ తేజ్ లాంటి హీరోలున్నా.. వారి కంటే అద్భుతమైన ఫిట్ నెస్ తో కనిపిస్తున్నారు. ఈ ఫిట్నెస్, డైట్ ఇప్పటివి కావు. ఈ వయసులో కూడా అంత స్ట్రాంగ్గా ఉన్నారంటే దాని వెనుక ఎన్నో ఏళ్ల కృషి ఉందని గుర్తించుకోవాలి. ఏడు పదుల వయసులో కూడా యంగ్ గా,యాక్టివ్ గా ఉంటూ.. గ్రేస్ఫుల్ గా డ్యాన్సు్ల వేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు చిరు. ఆయన ఇప్పటికీ ఇంత యాక్టివ్గా ఉన్నారంటే.. ఆయన ఫాలో అయ్యే ఫిట్ నెస్, డైట్ కారణం. చిరు డైట్ కి సంబంధించిన టిప్స్ అన్ని తన కొడుకు, హీరో రామ్ చరణ్ ఇస్తారని ఓ సందర్భంలో తెలిపా రు. ప్రోటీన్ తీసుకోవడం నుంచి ఫుడ్ వరకు ఎన్నో సలహాలు తీసుకుంటానని వెల్లడించారు. అయితే చిరు ఎక్కువగా వెజిటేరియన్ డైట్ తీసుకుంటారు. బ్యాలెన్స్డ్ గా ఉండే మీల్స్ ను ఆయన డైట్లో ఉండేలా ప్లాన్ చేసుకుంటారు. బయటి భోజనం కంటే ఇంటి భోజనానికే ఎక్కువ ఇష్టపడతారు. అలాగే సలాడ్స్, సూప్స్ ఎక్కువగా తీసుకుంటారు. అందుకే ఆయన ఇప్పటికీ ఫుల్ జోష్ గా ఉంటారు. తన కెరీర్ లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన చిరంజీవి.. ఇప్పుడు టాలీవుడ్ కు పెద్దదిక్కులా మారారు. సినిమా ఇండస్ట్రీలో ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తున్నారు. తన పెద్దరికాన్ని చాటుకుంటున్నారు.

## పునాదిరాళ్ళతో పునాది




మెగాస్టార్ నటించిన తొలి చిత్రం 'పునాదిరాళ్లు కాగా.. ముందుగా విడుదలైన చిత్రం 'ప్రాణం ఖరీదు'. 1983లో వచ్చిన ఖైదీ సినిమా చిరంజీవి కెరీర్‌ను పూర్తిగా మార్చింది. ఇది ఆయనకు టర్నింగ్ పాయింట్ ఇచ్చి, టాలీవుడ్‌లో పెద్ద స్టార్‌గా నిలబెట్టింది. టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీ రూపు రేఖలు మార్చిన కల్ట్ క్లాసిక్ మూవీ ఇది. కోదండరామిరెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ విజయాన్ని సాధించింది. 1992 నాటికి దేశంలోనే అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే స్థాయికి ఎదిగారు చిరు. 'ఆపద్బాంధవుడు' సినిమాకు ఏకంగా రూ. 1.25 కోట్లు తీసుకుని, భారతదేశంలో కోటి రూపాయలకు పైగా రెమ్యూనరేషన్ అందుకున్న తొలి నటుడిగా రికార్డ్ సృష్టించారు. ఇక చిరంజీవి నటించిన ఘరానా మొగుడు చిత్రం రూ. 10 కోట్ల వసూళ్లు సాధించి, టాలీవుడ్‌లో సరికొత్త మైలురాయిని తాకింది. అప్పట్లో జాతీయ మీడియా ఆయనను "బిగ్గర్ దన్ బచ్చన్" అంటూ కొనియాడింది. ఆ స్థాయిలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు మెగాస్టార్. చిరంజీవి నటించిన 'స్వయంకృషి' సినిమా రష్యన్ భాషలోకి కూడా అనువాదమైంది. మెగాస్టార్ నటించిన కొన్ని చిత్రాలు బాక్సాఫీస్ ను షేక్ చేశాయి. ఖైదీ, జగదేక వీరుడు అతిలోక సుందరి, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు, స్వయంకృషి, రుద్రవీణ, ఇంద్ర, ఠాగూర్, ఖైదీ నెం 150... తాజాగా మన శంకర వరప్రసాద్... ఇలా కొన్ని సినిమాలు ఆల్ టైమ్ హిట్లుగా నిలిచిపోయాయి.

## గర్వపడేలా కుటుంబం

చిరంజీవి నటనాప్రస్థానం కొనసాగుతున్న తరుణంలోనే ఇప్పుడు ఆ కుటుంబం నుంచి ఎంతో మంది హీరోలు టాలీవుడ్ లో స్టార్లుగా దూసుకుపోతున్నారు. చిరు సోదరుడు పవన్ కల్యాణ్ టాప్ హీరోగా కొనసాగుతూనే.. ఏపీ డిప్యూటీ సీఎంగా కీలకమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మెగాస్టార్ కుమారుడు రాంచరణ్ తనదైన శైలిలో అలరిస్తున్నారు. చిరు మేనల్లుడు అల్లు అర్జున్ ప్యాన్ ఇండియా స్థాయికి ఎదిగారు. ఇక వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ కూడా మంచి ఊపు మీద ఉన్నారు. అలా ఒక్కడుగా వచ్చిన చిరంజీవి ఇప్పుడు ఓ సమూహంలా మారారు. తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. తన కుటుంబంలోని యువ హీరోలతో పోటీపడుతూ చిరంజీవి సినిమాలు చేస్తున్నారు. ఆయన నటనాప్రస్థానం అంతే స్థాయిలో దిగ్విజయంగా కొనసాగాలని కోరుకుందాం.






# భూ సేకరణలో సమన్వయం చేసుకోవాలి

- వారం రోజుల్లోగా భూ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ భూ సర్వే పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రపురం, కారుకొండ రెవెన్యూ గ్రామాల పరిధిలో జరుగుతున్న భూ సర్వే పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ భూముల వివరాలు సర్వే పురోగతి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి సంబంధించిన అలైన్‌మెంట్ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హేమచంద్రపురం, కారుకొండ గ్రామాల పరిధిలో సుమారు 191.25 ఎకరాల భూమిని సర్వే చేయాల్సి ఉండగా సుమారు 7.50 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భూ సర్వే పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న కలెక్టర్‌కు ఇప్పటివరకు సుమారు 6 ఎకరాల మేర భూ సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించిన సర్వేను వేగవంతంగా పూర్తి చేసేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ప్రతిపాదిత అలైన్‌మెంట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సర్వే పనులను ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అవసరమైన సిబ్బందిని సమన్వయం చేసుకొని పనులను నిరంతరం కొనసాగించాలని సూచించారు. వారం రోజుల్లోగా మొత్తం భూ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. సర్వే పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమయంలో భూముల హద్దులు విస్తీర్ణం ఇతర సంబంధిత వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. భూ సర్వేకు సంబంధించి రైతులకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే వాటిని క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూ సర్వే ప్రక్రియకు సహకరించాలని అధికారులు నిర్వహించే సర్వే సమయంలో అవసరమైన సమాచారం అందించాలని రైతులను కోరారు. ప్రాజెక్టు పనుల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని భూసేకరణ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా అధికారులకు సహకరించాలని సూచించారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతుల విస్తరణకు సంబంధించిన పనుల్లో భూసేకరణ భూ సర్వే కీలకమైన అంశాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, సర్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- డిసెంబర్ నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ సూచన



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటుగా డిసెంబర్ నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. పాల్వంచ మండలంలో నిర్మిస్తున్న కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న వివిధ బ్లాకులను కలెక్టర్ పరిశీలించారు. బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్, తరగతి గదులు, ల్యాబొరేటరీ బ్లాక్ తదితర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల మేరకు నాణ్యతతో చేపట్టడంతో పాటు ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం వైద్య కళాశాల ప్రధాన భవనాలు హాస్టల్ భవనాలు ఆసుపత్రి తరగతి గదులు ల్యాబొరేటరీ బ్లాక్ తదితర నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ నిర్మాణ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న అంతర్గత రహదారులు లైబ్రరీ తరగతి గదులు ల్యాబొరేటరీలు విద్యార్థుల వసతి తదితర మౌలిక సదుపాయాలపై అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రతి సంవత్సరం 150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం నర్సింగ్ కళాశాలలో బోధన కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన వసతి తరగతి గదులు ల్యాబొరేటరీలు తాగునీరు ఇతర మౌలిక సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూరుతున్నాయా ఇంకా ఏవైనా అదనపు వసతులు అవసరమా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం జిల్లాకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని అన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రతి పనికి నిర్దిష్ట కాలపరిమితిని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్ నిర్మాణ పనులను నెల రోజుల్లోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మిగిలిన నిర్మాణ పనులను కూడా డిసెంబర్ నాటికి పూర్తిచేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు బోధనా సిబ్బంది వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత వైద్య ఇంజినీరింగ్ నిర్మాణ శాఖల అధికారులు నర్సింగ్ కళాశాల అధికారులు నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన మున్సిపల్ చైర్ పర్సన్

**ఆదిలాబాద్ :** శ్రావణ శుక్రవారం సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష తమ స్వగృహంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని అచరించారు.ఈ సందర్భంగా బండారి అనూష మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వరలక్ష్మి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ తమ కుల, మత సంప్రదాయాలకు అనుగుణంగా తమ ఇష్టదైవాలను భక్తిశ్రద్ధలతో ప్రార్థించుకుంటూ, మానసిక ప్రశాంతతతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ప్రజలందరికీ సకల ఐశ్వర్యాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వరలక్ష్మి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.



# భూ సేకరణలో సమన్వయం చేసుకోవాలి

- వారం రోజుల్లోగా భూ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం, మహా:సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ భూ సర్వే పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రపురం, కారుకొండ రెవెన్యూ గ్రామాల పరిధిలో జరుగుతున్న భూ సర్వే పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ భూముల వివరాలు సర్వే పురోగతి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి సంబంధించిన అలైన్‌మెంట్ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హేమచంద్రపురం, కారుకొండ గ్రామాల పరిధిలో సుమారు 191.25 ఎకరాల భూమిని సర్వే చేయాల్సి ఉండగా సుమారు 7.50 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భూ సర్వే పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న కలెక్టర్‌కు ఇప్పటివరకు సుమారు 6 ఎకరాల మేర భూ సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించిన సర్వేను వేగవంతంగా పూర్తి చేసేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ప్రతిపాదిత అలైన్‌మెంట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సర్వే పనులను ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అవసరమైన సిబ్బందిని సమన్వయం చేసుకొని పనులను నిరంతరం కొనసాగించాలని సూచించారు. వారం రోజుల్లోగా మొత్తం భూ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. సర్వే పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమయంలో భూముల హద్దులు విస్తీర్ణం ఇతర సంబంధిత వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. భూ సర్వేకు సంబంధించి రైతులకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే వాటిని క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూ సర్వే ప్రక్రియకు సహకరించాలని అధికారులు నిర్వహించే సర్వే సమయంలో అవసరమైన సమాచారం అందించాలని రైతులను కోరారు. ప్రాజెక్టు పనుల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని భూసేకరణ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా అధికారులకు సహకరించాలని సూచించారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతుల విస్తరణకు సంబంధించిన పనుల్లో భూసేకరణ భూ సర్వే కీలకమైన అంశాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, సర్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# "బద్లావ్ జరూరీ హై – మార్పు కావాలి" బస్సు యాత్ర

- ఇబ్రహీంపట్నంలో ఘన స్వాగతం పలికిన నాయకులు
- సమాజంలో మార్పు రావాలన్నా కావలి నరసింహ

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 21 మహా:** "బద్లావ్ జరూరీ హై - మార్పు కావాలి" నినాదంతో దేశంలో వ్యాప్త సీపీఐ బస్సు యాత్రకు ఇబ్రహీంపట్నంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. "బద్లావ్ జరూరీ హై - మార్పు కావాలి" అనే నినాదంతో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్రలో భాగంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర కొనసాగుతోంది. జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ బస్సు యాత్రను చేవెళ్లలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రారంభించారు. ఈ క్రమంలో శుక్రవారం బస్సు యాత్ర ఇబ్రహీంపట్నం చేరుకుంది. ఘన స్వాగతం పలికిన ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ ఇతర నాయకులు ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా, ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ... దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, కార్మికులు, రైతులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ప్రజల పక్షాన ఎర్రజెండా ఎప్పటికీ నిలబడుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని జంగయ్య తెలిపారు. బస్సు యాత్రలో సీపీఐ నాయకులు, ఓరుగంటి యాదయ్య, పోచమోని నీలమ్మ, ప్రభు లింగం, బొద్దుల జంగయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, ఏఐఎస్ఎఫ్ క్రాంతి, మహిళా జిల్లా కార్యదర్శి శ్రీదేవి, వంశీవర్ధనరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల నాయకులు ములుగు శివరాల, లక్ష్మయ్య, నర్సింహా, సూర్యం, సీతయ్య, నర్సింహా, యాదయ్య, బండ నర్సింహా, మున్సిపల్ నాయకులు బండి నరసింహ, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# పిల్లల కదలికలపై ఫోకస్ పెట్టాలి

- తల్లిదండ్రులకు అబ్దుల్ బాసిత్ సూచన
- చదువు కంటే ముందు గౌరవ మర్యాదలు నేర్పాలి
- గురువులపై తిరగబడి హత్య చేసే విధంగా దిగజారడం బాధాకరం
- ఈ సంస్కృతిని ప్రభుత్వం కట్టడి చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** మ పిల్లల కదలికలపై తల్లిదండ్రులు ఫోకస్ పెట్టి వారికి గౌరవ మర్యాదలు నేర్పించాల్సిన అవసరం ఉందని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.

పవిత్ర శుక్రవారం సందర్భంగా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ లోని "మస్జిద్ ఎ ఖుభా " ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువు అంటే మార్కులు ర్యాంకులు కాదని చదువు సంస్కారం నేర్పాలన్నారు. పెద్దల పట్ల ముఖ్యంగా విద్యా బుద్ధులు నేర్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే గురువుల పట్ల గౌరవం, వినయం నేర్పాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అతిగారాభం చేయవద్దన్నారు. విద్యాబుద్ధులు నేర్పే ప్రిన్సిపాల్ నే హత్య చేసే స్థితికి విద్యార్థులు దిగజారడం దారుణం అన్నారు. ఇకనైనా తల్లితండ్రులు తమ సంతానం దినచర్యల పట్ల శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వాలు సైతం పాఠశాలల్లో చిన్ననాటి నుండే పిల్లలకు నైతిక విలువలను తప్పనిసరిగా బోధించేలా చర్యలు చేపట్టాలని కోరారు. మానవతా విలువలు లేని సమాజం పట్ల బాధ్యత లేని నేటి చదువులు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు సమాజంలో అనైతికత, హత్యాచారాలు, అశాంతికి కారణమవుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్‌వారు మనకు ఇచ్చిన బానిస అనైతిక విద్యా మార్పుకోసం మేధావులు తల్లిదండ్రులు పోరాటం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మసీదు అధ్యక్షుడు అజీజ్ ఖాన్, సోను భాయ్, షబ్బీర్, అన్వర్, ఖరీం, అజ్జూర్, షమీం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బేస్ వర్క్‌షాప్‌లో ఫ్లీడర్ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి..

- సమయం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని వినతి..
- టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకట్

**మణుగూరు, మహా :** సింగరేణి మణుగూరు ఏరియాలోని ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్-2 కొత్త బేస్ వర్క్‌షాప్‌లో కార్మికుల సౌకర్యార్థం ఫ్లీడర్ క్యాంటీన్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు యాజమాన్యాన్ని కోరారు. శుక్రవారం మొదటి షిఫ్ట్‌లో పాత బేస్ వర్క్‌షాప్‌ను ఆయన సందర్శించి కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాత బేస్ వర్క్‌షాప్‌లో ఈపీ ఫిట్టర్, ఈపీ ఆపరేటర్, ఎంవీ డ్రైవర్, ఫిట్టర్, జనరల్ అసిస్టెంట్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న 22 మంది కార్మికులను కొత్త బేస్ వర్క్‌షాప్‌కు బదిలీ చేస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో అక్కడ అవసరమైన కనీస సౌకర్యాలను వెంటనే కల్పించాలని కోరారు. కొత్త బేస్ వర్క్‌షాప్ పరిధిలో సుమారు 500 మంది కార్మికులు విధులు నిర్వహిస్తుండగా, మొదటి షిఫ్ట్‌లోనే 300 మందికి పైగా పనిచేస్తున్నారని తెలిపారు. కార్మికులు కొత్త బేస్ వర్క్‌షాప్ మ్యాన్‌వే వద్ద మస్టర్ నమోదు చేసుకున్న అనంతరం క్యాంటీన్ సేవల కోసం చాలా దూరం నడవాల్సి వస్తోందన్నారు. తిరిగి పనుల కేటాయింపు ప్రాంతాలకు చేరుకునేందుకు సుమారు కిలోమీటరు వరకు నడవాల్సి రావడంతో విలువైన పని సమయం వృథా అవుతోందని పేర్కొన్నారు. దీంతో కార్మికులు డిస్ట్రిబ్యూషన్‌కు సకాలంలో హాజరు కాలేకపోవడంతో పాటు సంస్థ పనితీరు, ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కొత్త బేస్ వర్క్‌షాప్‌లోనే ఫ్లీడర్ క్యాంటీన్ సేవలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే తాగునీరు, విశ్రాంతి సౌకర్యం, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను అదనంగా సమకూర్చాలని కోరారు. కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాగేల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. సంస్థ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి టీబీజీకేఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రవీణ్, రామాచారి, మల్లేష్, హరికృష్ణ, చేతన్, లక్ష్మణ్‌రాజు, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ సమస్య పరిష్కారం అయ్యే వరకు నిద్రపోను

- బాధితుల కష్టాన్ని నా కష్టంగా భావిస్తా.. నా భుజాలపై బాధ్యత వేసుకుంటా..
- వెలిచాల రాజేందర్‌రావు



కరీంనగర్ మహా: 22ఏ నిషేధిత భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు అండగా నిలిచారు. "కాన్ఫిడెంట్‌గా ఉండండి.. మీ సమస్యను తప్పకుండా పరిష్కరించేలా కృషి చేస్తా. ఇది ఇక మీ సమస్య మాత్రమే కాదు.. నా బాధ్యత, నా కర్తవ్యం. సమస్య పరిష్కారం అయ్యే వరకు మీకు అండగా ఉంటా" అంటూ బాధితులకు భరోసా కల్పించారు.కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శుక్రవారం 22ఏ బాధితులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో బాధితులు హాజరై తమ సమస్యలను వివరించారు. నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నంబర్లు, ప్రభావితమైన భూముల విస్తీర్ణం, నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు తదితర అంశాలను రాజేందర్‌రావు బాధితులను అడిగి తెలుసుకున్నారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి డివిజన్ల పరిధిలో దాదాపు 140 సర్వే నంబర్లలో 1,000 ఎకరాలకు పైగా భూములు 22ఏ జాబితాలో ఉన్నట్లు బాధితులు తెలిపారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో క్రయవిక్రయాలు జరగకపోవడంతో పాటు బ్యాంకు రుణాలు, ఇతర ఆర్థిక అవసరాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బాధితుల సమస్యలను పూర్తిగా విన్న రాజేందర్‌రావు.. "మీ కష్టాన్ని నా కష్టంగా భావిస్తా. మీ బాధ్యతను నా భుజాలపై వేసుకుంటా. అతి త్వరలో సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటా" అని స్పష్టం చేశారు.

**మంత్రి దృష్టికి 22ఏ సమస్య**

22ఏ భూముల సమస్యను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని రాజేందర్‌రావు తెలిపారు. మెట్‌పల్లిలో మంత్రిని కలిసి కరీంనగర్‌కు సంబంధించిన నిషేధిత భూముల సమస్యలపై వినతిపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. మంత్రి ద్వారా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడించి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానన్నారు.ఇప్పటికే జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో ఈ అంశంపై మాట్లాడానని, ఆమె కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

**బాధితులతో కార్యాచరణ సమితి**

22ఏ బాధితులందరినీ సమన్వయం చేసి కార్యాచరణ సమితిని ఏర్పాటు చేసుకుని సమస్య పరిష్కారం కోసం కలిసికట్టుగా ముందుకు సాగుతామని రాజేందర్‌రావు ప్రకటించారు. నిబంధనల ప్రకారం పరిశీలన జరిపి పొరపాటున నిషేధిత జాబితాలో చేరిన భూములను జాబితా నుంచి తొలగించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న మాట్లాడుతూ 22ఏ సమస్య పరిష్కారానికి వెలిచాల రాజేందర్‌రావు ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆయన నాయకత్వంలో బాధితులందరినీ సమన్వయం చేసుకుని సమస్య పరిష్కారానికి కలిసికట్టుగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, కార్పొరేటర్లు పర్వతం మల్లేశం, వరాల నరసింగం, గుమ్మడి రాజకుమార్, ఇక్రమ్ సికిందర్, పదాల శ్రీజ అజయ్, సుధగోని మాధవి కృష్ణ గౌడ్, 22ఏ బాధిత సంఘం ప్రతినిధులు రాజగోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, అన్వేష్, చందు, జయపాల్‌రెడ్డి, కృష్ణరెడ్డి, అజిమ్, వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, రేకుర్తి మాజీ ఉపసర్పంచ్ గొల్లె కిష్టయ్య, పటేల్ సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**పాలకుర్తి , మహా :** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలంలోని గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ సూర రమ కొబ్బరికాయ కొట్టి ఈ పనులను ప్రారంభించారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు DMFT నిధులు కేటాయించాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి గ్రామానికి మొత్తం రూ. 15 లక్షల DMFT నిధులు మంజూరు చేశారు.మంజూరైన నిధులలో భాగంగా మొదటి విడతగా రూ. 5 లక్షల వ్యయంతో ఓర్సు ఎల్లస్వామి ఇంటి నుంచి నర్ర కుమార్ ఇంటి వరకు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు. ఈ డ్రైనేజీ నిర్మాణంతో గ్రామ ప్రజలకు దీర్ఘకాలంగా వేధిస్తున్న మురుగునీటి సమస్య తొలగిపోవడంతో పాటు, పారిశుధ్యం మెరుగుపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్యాల ఉదయ్, వార్డు సభ్యులు కోమిరే జ్యోతి రాజు, కంకటి శ్రీనివాస్ గౌడ్, సూర స్వరూప, సూర చిన్న మల్లయ్య, తపట్ల మోహన్, చొక్కాల వైష్ణవి-ఉదయ్, సట్ల అశోక్, కొండ్రా సాయి, జంపాల శారదా మాజీ వార్డు సభ్యులు ఓర్సు ఎల్లస్వామి,సంపంగి కుమార్,కోమిరే సురేష్, బాధవత్ శంకర్ నాయక్,కోమిరే శంకర్, ధరంగుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి..

- లంకమల్లారం బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం
- విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు చేసిన డాక్టర్ ఉమాదేవి

**మణుగూరు, మహా :** విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమతుల్య ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మణుగూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమాదేవి సూచించారు. మణుగూరు లంకమల్లారంలోని తెలంగాణ టిడబ్ల్యూయుఆర్ జేసి బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఆమె సందర్శించి ఆరోగ్య కార్యక్రమం, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన చికిత్స అందించారు. వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం, ఆరోగ్య పరిరక్షణతో పాటు మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) పై అవగాహన కల్పించారు. తడి బట్టలు ధరించకుండా జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం వసతి గృహంలోని వంటశాలలను డాక్టర్ ఉమాదేవి పరిశీలించారు. ఆహార పదార్థాలను పరిశుభ్రంగా నిల్వ చేయాలని, వంట గదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థినులకు అందించే ఆహారం విషయంలో భద్రతా ప్రమాణాలను పాటించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డి పరంగిణీ, హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, ఏఎన్ఎం సుమ, ఆశా కార్యకర్త శైలజ పాల్గొన్నారు.



# ఆపదలో అప్రెంటిస్‌కు అండగా..

- రూ.25 వేల ఆర్థిక సాయం అందించిన ఓసీ-2 డంపర్ మెయింటెనెన్స్ ఉద్యోగులు..

**మణుగూరు, మహా :** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సింగరేణి ఐటీఐ అప్రెంటిస్ రవి కిషోర్‌కు ఓసీ2 డంపర్ మెయింటెనెన్స్ విభాగం ఉద్యోగులు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన రవి కిషోర్ మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సహచర ఉద్యోగులు మానవతా దృక్పథంతో స్పందించారు. తమ వంతు సహాయంగా సమకూర్చిన రూ.25 వేల నగదును విభాగం ఇన్‌చార్జి మనోహర్ చేతుల మీదుగా రవి కిషోర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించి ఉద్యోగులంతా సహాయం అందించారని తెలిపారు. రవి కిషోర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనుకోని ప్రమాద సమయంలో తమకు అండగా నిలిచిన ఓసీ2 డంపర్ మెయింటెనెన్స్ ఉద్యోగులకు రవి కిషోర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నారాయణఫన్, రామకృష్ణ, ఎఫ్ఎం షేక్ అబ్దుల్ రవూఫ్, మేకల ఈశ్వర్‌రావు, జీవరత్నం, దీపక్, నవీన్, సీహెచ్ వెంకటేశ్వరరావు, శాంతి కుమార్, ఏఎస్ఎన్ ప్రసాద్, నర్సింహారావు, డి. వెంకటేశ్వరరావు, మన్సూర్ అలీ, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యాల పెంపు కోసం..

- ఉర్దూ అకాడమీ ఔ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్
- పబ్లిక్ రీడింగ్ రూమ్ ల ప్రారంభం
- సద్వినియోగం చేసుకోవాలన్న కలెక్టర్



ఆదిలాబాద్ మహా: మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు, యువత కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు వివిధ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లోని ఉర్దూ భవన్‌లో తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా గ్రంథాలయ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉర్దూ అకాడమీ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్, పబ్లిక్ రీడింగ్ రూమ్ లను కలెక్టర్ ప్రారంభించారు.ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ, విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలకు చెందిన యువత, నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. సాంకేతిక నైపుణ్యాలతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులకు పబ్లిక్ రీడింగ్ రూమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను యువతీ యువకులు వినియోగించుకుని విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఖలీం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల గుట్టు రట్టు

- ఐదుగురు బీహార్ వాసుల అరెస్ట్
- నిందితులపై దేశవ్యాప్తంగా 498 సైబర్ నేరాల ఫిర్యాదులు
- 3.5 కోట్ల వరకు మోసం
- పది సెల్ ఫోన్లు, 70వేల నగదు స్వాధీనం
- మీడియాకు వివరాలు వెల్లడించిన ఎస్పీ




**ఆదిలాబాద్ మహా** : దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు చేస్తూ కోట్లల్లో మోసాలు చేసిన ఐదుగురు బీహార్ కు చెందిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. స్థానిక ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. నిందితులు దేశవ్యాప్తంగా 500 నేరాలకు పాల్పడి ప్రజల వద్ద మోసం చేసి దాదాపు 3.5 కోట్ల వరకు డబ్బులను కాజేసినట్లు తెలిపారు. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే 90 సైబర్ క్రైమ్ నేరాలలో ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఒక నకిలీ ఫర్టిలైజర్ ఫ్రాంచైజీ ఇచ్చే వెబ్ సైట్ ఓపెన్ చేసి దేశవ్యాప్తంగా నకిలీ వెబ్సైట్ లో అప్లికేషన్ ద్వారా బాధితుల వివరాలు, ఆధార్ పాన్ కార్డులు,బ్యాంకు ఖాతాల వివరాలను సేకరిస్తారన్నారు. విడతలవారీగా బాధితుల వద్ద నుండి సర్వీస్ , లైసెన్సు , ట్రేడ్ ట్రాన్స్ఫర్ ఫీజు అంటూ లక్షల్లో వసూలు చేసి మోసం చేస్తున్నట్టు తెలిపారు.అలాగే లోన్ కోసం ఆన్లైన్ లో వెతికే బాధితుల వద్ద నుండి బజాజ్ లోన్ పేరుతో ఆధార్ , పాన్ కార్డు ద్వారా వివిధ రకాల ఫీజుల కింద లక్షల్లో వసూలు చేస్తున్నట్టు తేలిందన్నారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తిని నేషనల్ ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెట్ పేరుతో నకిలీ ప్రకటన ద్వారా ఫ్రాంచైజీ ఇప్పిస్తామని నమ్మించి 3 లక్షల 85వేల 725 రూపాయలు దండుకున్నట్టు తెలిపారు.బాధితుడి ఫిర్యాదుతో సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు బీహార్ కు చెందిన అభిషేక్ కుమార్ ,ఆశుతోష్ కుమార్, నిషు కుమార్, రితేష్ కుమార్, అభినాష్ కుమార్ లను గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. బాధితుల వద్ద నుండి మోసం చేసి వసూలు చేసిన డబ్బులలో 8 లక్షల రూపాయలను బ్యాంకు ఖాతాలు, స్టాక్ మార్కెట్ లో ఇన్వెస్ట్ చేసినట్లు గుర్తించి వాటిని జప్తు చేసినట్టు తెలిపారు.ఆన్‌లైన్‌లో కనిపించే ఫ్రాంచైజీలు, ఉద్యోగాలు, పెట్టుబడులు, లైసెన్సులు తదితర ప్రకటనలను పూర్తిగా ధృవీకరించకుండా ఎలాంటి నగదు చెల్లింపులు చేయవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ నేరగాళ్లు పంపించే లింకులు, నకిలీ వెబ్‌సైట్లు, బ్యాంకు ఖాతాలు, యూపీఐ వివరాలను నమ్మి డబ్బులు బదిలీ చేయవద్దన్నారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్లను గుర్తించి అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ జి శ్రావణ్, ఎస్సైలు పీర్ సింగ్, గౌతం, గోపికృష్ణ, సిబ్బంది త్రిశూల్, రాజేష్, పురుషోత్తం, రవీందర్, సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై జోనల్ కమిషనర్ సమన్వయ సమావేశం

**రాజేంద్రనగర్ మహా;** గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులతో జోనల్ కమిషనర్ చంద్రకళ శుక్రవారం జోనల్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించి, గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, లైటింగ్, నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు, వ్యర్థాల తొలగింపు నిమజ్జనం శుభ్రపరిచే చర్యలపై సమీక్షించారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ తీగలు, స్తంభాల ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల సరిచేయడం, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు, లైటింగ్ ఏర్పాట్లు ఊరేగింపు విగ్రహాలకు విద్యుత్ తీగల నుండి తగినంత దూరం ఉండేలా చర్యలు చేపట్టేందుకు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సంబంధిత సిబ్బందిని అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో శంషాబాద్ డిసిపి రాజేష్, శంషాబాద్ జోన్ ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే, ఏసీపిలు, స్టేషన్ ఆఫీసర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డిప్యూటీ అధికారులు, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ, విద్యుత్ శాఖ అధికారులు, అలాగే భాగ్యనగర్ ఉత్సవ సమితి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు హాజరయ్యారు.



# కీసరలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురికి తీవ్ర గాయాలు

**కుషాయిగూడ, మహా :** కీసరలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కీసరగుట్ట కమాన్ సమీపంలోని సిమెంట్ బ్రిక్స్ కంపెనీ వద్ద ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.గాయపడిన ముగ్గురూ అంకిరెడ్డిపల్లికి చెందినవారిగా గుర్తించారు. కీసరలోని రా స్టూడియోలో పనిచేస్తున్న వీరు రెండో షిఫ్ట్ విధులకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలిసింది. క్షతగాత్రులను కీసరలోని భాను ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అత్యవసర వేళల్లో వాకీటాకీలు తప్పనిసరి

**జిడబ్ల్యుఎంసీ కమిషనర్ టి. వెంకన్న**

**వరంగల్, కార్పొరేషన్ మహా;** రోజువారీ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు సిబ్బంది అధికారుల మధ్య సమాచారాన్ని వాకీటాకీల ద్వారా సమర్థవంతంగా వినియోగించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న సూచించారు.శుక్రవారం బల్దియా కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులకు వాకీటాకీలను అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలు, అత్యవసర పరిస్థితుల్లో అధికారుల మధ్య వేగవంతమైన సమాచార మార్పిడి, సమన్వయానికి వాకీటాకీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించి, విధి నిర్వహణలో వాకీటాకీల వినియోగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు.

# ఆందోళన బాటలో ఉద్యోగులు.!

- పిఆర్సి డిఏలు ఓపిఎస్ పునరుద్ధరణకు డిమాండ్.
- ఈ నెల 27న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా?
- సెప్టెంబర్ 10న హైదరాబాదులో మహాధర్నా
- జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 21 మహా:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు,కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలకు ఉద్యోగ సంఘాలు సిద్ధమవుతున్నాయని, జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్ అన్నారు అన్నారు. పిఆర్సిని వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న ఆరు డీఎలను విడుదల చేయాలని, కంట్రిబ్యూటరీ పెన్సిల్ స్కీమ్ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ (ఓపిఎస్) విధానం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డులు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతున్నాయి.. ఉద్యోగులు బదిలీలు, పదోన్నతలు వెంటనే చేపట్టాలని జీవో నెంబర్ 25ను సవరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. జీవో నెంబర్ 90 అమలు చేయడంలో పాటు ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షనర్, కార్మికులకు సంబంధిత ఇతర పెండింగ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాయి.

**దశలవారీగా వారిగా ఆందోళన కార్యక్రమాలు.**

సమస్యల పరిష్కారానికి టీజీఈ జెఎసి ప్రకటించిన కార్యాచరణ లో భాగంగా ఈనెల 27న రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 1న పెన్షనర్ విద్రువ దినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ పేరుతో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఉద్యోగ సంఘ నాయకులు తెలిపారు.

పిఆర్సి అమలు చేయాలి..

**ఊటు యశ్వంత్ జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్..**

ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న పిఆర్సి అమలు కాకపోవడం ఆరు డిఏలు పెండింగ్లో ఉండటం ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తికి కారణం అవుతుంది. సిపిఎస్ రద్దు ఓపిఎస్ పునరుద్ధరణ పై ఇచ్చిన హామీలు అమలులో జాప్యం జరుగుతుందని ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, ఆరోగ్యపతకం సమస్యలు వెంటనే పరిష్కరించి ఆర్థిక ఇబ్బందులు తొలగించాలీ లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని తెలిపారు..

**ఉద్యోగుల హక్కు లను గుర్తించాలి...**

డాక్టర్ కే.రామరావు టిజిఈజెఏసి జిల్లా కన్వీనర్..

ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డిఏలు ,పిఆర్సి వివిధ బిల్లులు వెంటనే చెల్లించి ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలి. కుటుంబ ఉద్యోగ బాధ్యతలతో రతమతమవుతున్న ఉద్యోగులపై అధికారులు వేధింపులు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే ఉద్యోగుల ఐక్యశక్తిని ప్రజాస్వామ్యం పద్ధతిలో చూపిస్తామని అన్నారు.

# శ్రావణ శుక్రవారం ఘనంగా వేడుకలు

**భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు**

**సత్తుపల్లి, ఆగస్టు 21: మహా :** శ్రావణమాసం సందర్భంగా సత్తుపల్లి పట్టణం, పరిసర ప్రాంతాల్లో శ్రావణ శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామునే ఇళ్లను శుభ్రం చేసి రంగవల్లులు, పూల అలంకరణలు, మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం అమ్మవారి ప్రతిమలను సాంప్రదాయబద్ధంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు.పసుపుతో గౌరీదేవిని తయారు చేసి, కలశాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తి శ్రద్ధలను చాటుకున్నారు.తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సకల సిరిసంపదలతో వర్ధిల్లాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, దేశం సుభిక్షంగా ఉండాలని మహిళలు అమ్మవారిని ప్రార్థించారు.వ్రతం అనంతరం తోటి ముత్తైదువులకు చీరసారె, పూలు, పండ్లు, తాంబూలాలను వాయనంగా అందించి పరస్పరం ఆశీర్వాదాలు తీసుకున్నారు. దీంతో సత్తుపల్లి ప్రాంతంలోని పలు ఇళ్లలో శ్రావణ శుక్రవారం వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో కన్నులపండువగా సాగాయి.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**: ఏఈ నరసింహ**

**వలిగొండ, ఆగస్టు 21 మహా న్యూస్ :** వలిగొండ మండలంలోని ఆరూరు సబ్‌స్టేషన్ పరిధిలోని ఆరూరు, వెలువర్తి, పులిగిల్ల గ్రామాలతో పాటు పులిగిల్ల సబ్‌స్టేషన్ పరిధిలోని ఆరూరు, గుర్నాథ్‌పల్లి, జంగారెడ్డిపల్లి, అప్పిరెడ్డిపల్లి, నర్సాయిగూడెం, పులిగిల్ల, వెలువర్తి, కంచనపల్లి గ్రామాలకు నేడు మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## సాంకేతిక సమస్య తో నేటి సరఫరా బంద్

**వరంగల్, కార్పొరేషన్ మహా ;**ధర్మసాగర్ 60 ఎం ఎల్ డి వ్యవస్థలో సాంకేతిక సమస్య వల్ల వరంగల్ పరిధి లోని పలు ప్రాంతాల్లో నేడు (శనివారం) నీటి సరఫరా ను నిలిపి వేస్తున్నట్లు బల్దియా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు నేడొక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ సాంకేతిక సమస్య వల్ల వరంగల్ పరిధి లోని కరీమాబాద్ ప్రాంతం లో ఒక రోజు (శనివారం) నీటి సరఫరా ను నిలిపి వేయడం జరుగుతుందని ఆయా ప్రాంతాల వాసులు ఇట్టి విషయాన్ని గమనించి బల్దియా కు సహ కరించాలని ఈ ఈ కోరారు.




## క్రికెట్ ప్లేయర్‌కు టుంబానికి ఆర్థిక సహాయం

- **అందజేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ**

**వరంగల్, కరీమాబాద్ మహా ;**వరంగల్ నగరం 39వ డివిజన్ లోని కరీమాబాద్, ఎస్ ఆర్ఆర్ తోట ప్రాంతానికి చెందిన వరంగల్ వారియర్ క్రికెట్ ప్లేయర్ విశ్వ నాథ్ వైష్ణవ్ గత నెలలో హైదరాబాద్ లోని ఎల్.బి స్టేడియం లో ప్రాక్టీస్ చేసి బయటకు వేస్తున్న సమయంలో రోడ్ ఆక్సిడెంట్ వలన సుమారుగా 20 రోజులు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి వాక్ ఫౌండేషన్ ద్వారా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతిని ధి డాక్టర్ వన్నాల వెంకటరమణ రూ.8000 ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా గారు, గిర్మాజిపేట మండల అధ్యక్షుడు సీతా నగరాజు , సీనియర్ నాయకులు ఆకుతోట రాజేందర్, శివ, బిజెపి నాయకులు ఉన్నారు.

## మందమర్రి కే.కే1 సి.హెచ్.పి. లో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

**మందమర్రి, మహా :** మందమర్రి ఏరియా కే.కే1 సి.హెచ్.పి. దుర్గ భవాని ఆలయంలో శుక్రవారం వైభవంగా వరలక్ష్మీ వ్రతం మహోత్సవ కార్యక్రమా న్ని ఆలయ నిర్వాహకులు ఈచునూరి నర్సింగ్ భవాని ఘనంగా నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని ప్రత్యే కంగా అలంకరించి, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రత కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మహిళలు వాయనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో కళకళలాడిం ది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తమ కుటుంబాలకు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగా లని అర్చకులు ప్రార్థించారు. ఈ వ్రతాన్ని శ్రావణ మాసంలో చేయడం వల్ల భర్తకు ఆయురారోగ్యా లు, ఐశ్వర్యాలు కలుగుతాయని చెప్పారు.

# చూశారు.. సమస్యలు గుర్తించారు

- **24 గంటల్లో పరిష్కరించారు..**
- **బాలికల సదనంలో సౌకర్యాలకు సబ్ కలెక్టర్ చొరవ..**
- **డైనింగ్ టేబుళ్లు, కుర్చీలు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్ల ఏర్పాటు**
- **చిన్నారులకు ప్రత్యేక విందు..**
- **స్వయంగా పర్యవేక్షించిన తహసీల్దార్ నరేష్..**



**మణుగూరు, మహా :** సమస్యను గుర్తించడం ఒక ఎత్తయితే.. దానికి తక్షణ పరిష్కారం చూపడం మరో ఎత్తు. మణుగూరులోని బాలికల అనాథ శరణాల యంలో గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అక్కడి చిన్నా రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించారు. అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో గంటల వ్యవధిలోనే అవసరమైన సౌకర్యాలు సమకూరాయి. సబ్ కలెక్టర్ గురువారం బాలికల సదనాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేసిన సందర్భంగా చిన్నారులతో మాట్లాడి అక్కడి వసతులను పరిశీలించారు. పిల్లల కు సరిపడా డైనింగ్ టేబుళ్లు, కుర్చీలు లేకపోవడంతో పాటు మరికొన్ని ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అవసరమని గుర్తించారు. వీటిని ఆలస్యం చేయకుండా సమకూ ర్చాలని మణుగూరు తహసీల్దార్ నరేష్‌ను ఆదేశిం చారు. అంతేకాకుండా పిల్లలు కోరుకున్న విధంగా ప్రత్యేక విందును ఏర్పాటు చేయాలని సూచించారు.

**ఆదేశాలు.. ఆ వెంటనే అమలు**

సబ్ కలెక్టర్ ఆదేశాలకు తహసీల్దార్ నరేష్, ఆయన బృందం వెంటనే స్పందించారు. అవసరమైన డైనింగ్ టేబుళ్లు, కుర్చీలు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లను సమకూర్చడంతో పాటు చిన్నారులకు ప్రత్యేక భోజ నాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ స్వయంగా దగ్గ రుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తనిఖీలో గుర్తిం చిన సమస్యలకు తక్షణ పరిష్కారం లభించడంతో సదనంలోని చిన్నారులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. తహసీల్దార్, ఆయన బృందం చూపిన తక్షణ స్పందన, అంకితభావాన్ని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అభినందించారు. చిన్న సమస్యగా కనిపించినప్పటికీ విద్యార్థులు, చిన్నారుల రోజువారీ జీవితంపై ప్రభావం చూపే అంశాలను అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని పేర్కొన్నారు.

**ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి**

సబ్ కలెక్టర్ డివిజన్ పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకులాలు, కళాశా లలు, హాస్టళ్లు, ఇతర ప్రభుత్వ సంస్థల్లో ఉన్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించి తక్షణ పరిష్కారానికి చొరవ చూపాలని మృనాల్ శ్రేష్ట సూచించారు. సకాలంలో స్పందించే అధికార యంత్రాంగంతో పిల్లలు, విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పనలో అర్థవంతమైన మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు. సౌక ర్యాల ఏర్పాటు, ప్రత్యేక భోజన కార్యక్రమాన్ని తహసీల్దార్ నరేష్‌తో పాటు సంబంధిత సదనం అధికారులు, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పర్య వేక్షించారు



## ప్రజల కోసమే పోలీస్ " ఫిర్యాదుల పై తక్షణమే స్పందించాలి

- **వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపిఎస్**
- **మడికొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ**

**హనుమకొండ, మహా :** హనుమకొండ జిల్లా సెంట్రల్ జోన్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ శుక్రవారం సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమి షనర్‌కు స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ పుల్యాల కిషన్ పూల మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిష నర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించడం తో పాటు, స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించడం తో పాటు, స్టేషన్ పరిధిలో తరుచు అధిక సంఖ్యలో జరిగే నేరాలు, స్టేషన్ పరిధి లోని గ్రామాలు, ప్రస్తుత గ్రామాల్లో స్థితిగతులు, స్టేషన్ నిర్వహణ, పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ వేణు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందిని ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవ హరించాలని, స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఫిర్యాదు దారుని కి రశీదు అందజేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులను పోలీస్ స్టేషన్ ఎక్కువ సేపు వేచి వుండే పరిస్థితి రాకుండా స్టేషన్ అధికారులు, సిబ్బంది చూడాలని. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చే ఫిర్యాదుల పై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



## మహిళలు సుమంగళిగా ఉండేందుకే వరలక్ష్మి వ్రతం

- **మహిళలకు బొట్టు, చీరలు, గాజుల పంపిణీ**
- **మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, రెడ్డిశెట్టి నాగరాణి**

**కుషాయిగూడ, మహా :** మహిళలు సుమంగళిగా ఉండేందుకే వరలక్ష్మి వ్రతం ఆచరిస్తా రని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సతీమణి రెడ్డిశెట్టి నాగరాణి పేర్కొన్నారు. జవహర్ నగర్ సంతోష్ నగర్ లోని అంగన్వాడి స్కూల్ వద్ద శ్రావణ శుక్రవా రం పురస్కరించుకొని వంద మంది గర్భిణీ స్త్రీలకు పసుపు బొట్టు చీరలను గాజులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్డి శెట్టి నాగరాణి, రెడ్డి శెట్టి శ్రీ నివాసులు హాజరై మాట్లాడుతూ మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకే ఈ వ్రతం నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి సంవ త్సరం లాగే ఈ సంవత్సరం కూడా పసుపు బొట్టు చీరలను అందజేస్తున్నామని తల్లి వరలక్ష్మిని ఎవరైతే భక్తిశ్రద్ధలతో పూజిస్తారో వారికి ఆ తల్లి కరుణ కటాక్షాలు ఉంటాయని తెలిపారు. అందరి కోరికలను తీర్చే కల్పవల్లి అని సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు సహధర్మచా రిని అని పేర్కొన్నారు. తల్లి వరలక్ష్మి దయతో జవహర్ నగర్ లోని ప్రజలందరూ చల్లంగా ఉండాలని కోరుకున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడిగే సవిత గౌడ్, మౌనిక రెడ్డి, రంజిత, వసంతరాణి, అంగన్వాడి టీచర్ బాలమణి, మౌనిక, కాలనీ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద గోల్కొండ ఓ ఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం

**గార్డెన్ కార్మికుడుమృతి..**



**రాజేంద్రనగర్ మహా; శంషాబాద్** పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం శుక్రవారం జరిగింది. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ పై గార్డెన్ పనులు చేస్తున్న నవీన్ రాజు అనే కార్మికున్ని వేగంగా వచ్చిన కియా కారు ఢీకొట్టడంతో కార్మికుడికి తీవ్రమైన గాయాలయి సంఘటన స్థలంలోనే నవీన్ రాజు అనే గార్డెన్ కార్మి కుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి కార్మికులు సంఘటన స్థలానికి చేరుకుని మృతికి కా రకులైన కారు డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్డుపై ఆందోళనకు దిగారు. మృతదేహాన్ని తరలించేందుకు కార్మికులు ని రాకరించారు. గార్డెన్ కాంట్రాక్టర్ వెంటనే రావాలని ఆందోళన చేశారు.

**కాంట్రాక్టర్ పై కార్మికుల ఆగ్రహం..**

సంవత్సరాలుగా ఓఆర్ఆర్ గార్డెన్ పనుల్లో కార్మికు లుగా పనిచేస్తున్న తమకు ఎలాంటి భరోసా లేదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ పై మితిమీరిన వేగంతో వస్తున్న వాహనాలు మమ్మల్ని ఢీ కొట్టి మా ప్రాణాలు తీస్తున్నాయి. కాంట్రాక్టర్ మాత్రం పట్టించుకోవడం లేదు. మాకు ఇన్సూరెన్స్, ఐడి కార్డ్, సరైన వేతనం ఇవ్వాలి.మా కష్టాన్ని దోచు కుంటున్నారు. ప్రాణాలు పోయిన కూడా పట్టించు కోరని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ తమకు న్యాయం చేసే వరకు మృతదేహాన్ని తరలించేది లేదని తోటి కార్మికులు స్పష్టం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి బాధితులను సముదాయించి అక్కడినుంచి పంపించి వేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతాలు ఊరురా వెల్లివిరిసిన అధ్యాత్మికత..

**మొయినాబాద్ మహా:**వరాల లక్ష్మి అందరిని సు ఖసంతోషాలతో చల్లగా చూడాలని గ్రామాలలో భక్తులు వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించా రు. శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజలు కావడంతో మొయినాబాద్ మండల, మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహిం చారు. అదే విధంగా వారివారి ఇళ్లల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాలు ఏర్పాటు చేసి పూజారులు, పండితుల చేత పూజా కార్యక్రమాలను జరిపించా రు. ఈ సందర్భంగా వరలక్ష్మి సామూహిక పూజలు మహిళలు, దంపతులు పాల్గొని అమ్మవారికి నూతన వస్త్రాలు, పూలు, పండ్లు నైవేధ్యంతో పాటు వరలక్ష్మికి ఇష్టమైన పిండి వంటకాలను వివిధ రూపంలో ఏర్పాటు చేసి నైవేధ్యంగా సమర్పించారు. దీంతో గ్రామాలల్లో నిర్వహించిన వరలక్ష్మి వ్రతాలు భక్తిశ్రద్ధలతో ఊరురా వెల్లివిరిసి ఆధ్యాత్మికత సంతరించుకుంది.




## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఈసీఐ కార్యదర్శి

**వరంగల్, బ్యూరో మహా ;** వరంగల్ జిల్లాలో కొనసా గుతున్న సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను పరిశీలిం చేందుకు వచ్చిన భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటరు సర్వే ప్రక్రియను, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ) నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ఓటర్ల వివరాల సేకరణ, ధ్రువీకరణ తదితర అంశాల పై బి.ఎల్.ఓ లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భారత ఎన్నికల సంఘం కార్య దర్శి నవీన్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాల్గొని జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలకు చెందిన ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమగ్ర ఓటరు సర్వే నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భారత ఎన్ని కల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో బీఎల్ఓల ను నియమించి ట్రైనింగ్ ఇవ్వాలన్నారు.

జిల్లాలో నో మ్యాపింగ్ అనామలీస్‌లో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసేందుకు అదనపు ఏఈఆర్ఓల ను నియమించేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.ఓటర్లకు జారీ చేసిన నోటీసులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించాలని సూచించారు.సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా, పక డ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల వివరాల పరిశీలన, ధ్రువీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించినా ప్రత్యేక సమగ్ర ఓటరు సర్వే జరిగిన తీరును పిపిటి ద్వారా భారత ఎన్నికల కమిషనర్ చైర్మెన్ నవీన్ కుమార్ కు వివరిం చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ తూర్పు నియోజక వర్గ ఇ ఆర్ ఓ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, నర్సంపేట ఆర్డీవో మరియు ఇ ఆర్ ఓ ఆర్డీవో ఉమారాణి, వర్ధన్న పేట ఇ ఆర్ ఓ మరియు వరంగల్ ఆర్డీవో సుమ, డి ఆర్వో విజయ లక్ష్మి, 13 మండలాల ఏ ఇ ఆర్ ఓ లు మరియు తహసీల్దార్లు , ఎలక్షన్ సూపరిండెంట్ రజిని తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రమైన నగరమే ప్రధాన లక్ష్యం

- **జిడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న**
- **డివిజన్లలో పారిశుధ్యాన్ని నిశితంగా పరిశీలించిన కమిషనర్**




**వరంగల్, కార్పొరేషన్ మహా :** గ్రేటర్ వరంగల్ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసి, ఎంపిక చేసిన డివిజన్ల ను మోడల్ డివిజన్లు గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.శుక్రవారం కమిషనర్ నగరంలోని పలు డివిజన్లలో ఆకస్మికంగా క్షేత్రస్థాయి పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించి, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు, ఇంటింటి చెత్త సేకరణ, తడి-పొడి వ్యర్థాల విభజన, రోడ్లు, ఖాళీ ప్రదేశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.9వ డివిజన్‌ను పూర్తిస్థాయి మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల ని కమిషనర్ ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి వ్యర్థాలను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి కుటుం బానికి ఇంటి వద్దనే వ్యర్థాల విభజన పై అవగాహన కల్పించి, ప్రజల్లో ప్రవర్తనా మార్పు తీసుకురావాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల భాగస్వా మ్యాన్ని పెంచేందుకు రెసిడెంట్స్ అసోసియేషన్లు, స్వ చ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజా సంఘాలను భాగస్వా మ్యం చేయాలని సూచించారు.డివిజన్ పరిధిలో అన వసరంగా ఏర్పాటు చేసిన బిల్‌బోర్డులు, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్స్‌ను తొలగించి, ప్రధాన రహదారులు, రోడ్డు మార్జిన్లు, ఖాళీ ప్రదేశాలు చెత్తాచెదారం లేకుండా పరి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు. ప్రతిరోజూ పారిశుద్ధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ, డివిజన్‌ను నగరానికి ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దా లని స్పష్టం చేశారు.57వ డివిజన్‌లోని అశోక్‌నగర్ ప్రాంతాన్ని మోడల్ ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య ని ర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.అశోక్‌నగర్‌లోని వైకుంఠ ధామాన్ని ఆధునిక వైకుంఠధామంగా అభివృద్ధి చేసి, దాని పరిశుభ్రత, నిర్వహణపై నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వైకుంఠధామం నిర్వహణ బాధ్యతను సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ సమర్థవంతంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

**తడి–పొడి వ్యర్థాల సేకరణ పై పరిశీలన**

క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా కమిషనర్ స్వయంగా స్వచ్ఛ ఆటోలను పరిశీలించి, ఇంటింటి నుంచి తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ సమయంలోనే వ్యర్థాల విభజన జరిగేలా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

**ప్రతిరోజూ నివేదిక సమర్పించాలి**

నగరవ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సీఎంహెచ్‌ఓ, శానిటరీ సూపరింటెండెంట్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించా రు. ప్రతిరోజూ పారిశుద్ధ్య పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలని, ఆ నివేదిక ఆధారంగా నిత్యం సమీక్ష నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రతి డివిజన్‌లో అధి కారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశు ద్ధ్య పరిస్థితులను పరిశీలించాలని, సమస్యలను గుర్తిం చిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కేవలం ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, ఆదేశాల అమలు క్షేత్ర స్థాయిలో కనిపించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాల ని కమిషనర్ స్పష్టం చేశారు.నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ఇంటి స్థాయి నుంచే వ్యర్థాల విభజన, పరిసరాల పరిశుభ్రత పై ప్రజల్లో అవ గాహన పెంచాలని అధికారులకు సూచించారు.కమి షనర్ వెంట సీఎంహెచ్‌ఓ డాక్టర్. రాజారెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ నరేందర్,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నరేంద్ర, ఇస్రం శ్రీను, తదితరులు ఉన్నారు.

**కొబ్బరి వ్యర్థాల రీసైక్లింగ్‌కు ప్రాధాన్యం**

ప్రాసెసింగ్ యూనిట్లలో ఉత్పత్తి అవుతున్న కొబ్బరి వ్యర్థాలను సమర్థవంతంగా విని యోగించి, రీసైక్లింగ్ చేసే విధంగా అవసర మైన యంత్రాలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. వ్యర్థాలను వనరులుగా మార్చే విధానంలో ఈ యూనిట్లను సుస్థిర ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయాలని తెలిపారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్ బాగు చేయించలేరా?

- **అంబులెన్స్‌ను బాగు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి**
- **వేములకొండ పరిసర ప్రాంతాల ప్రజలు స్థానిక ఎమ్మెల్యేకు వినతి**

**వలిగొండ, ఆగస్టు 21, మహా న్యూస్ :** వలిగొండ మండలంలోని వేములకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్‌కు మరమ్మతులు చేయించి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని వేములకొండ పరిసర ప్రాంతాల ప్రజలు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు. గతంలో ప్రజలకు అత్యవసర సేవలు అం దించేందుకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కొద్దిరోజుల తర్వాత అంబులెన్స్ చె డిపోవడంతో మరమ్మతులు చేయించకుండా ఆసుపత్రి ఆవరణలోనే ఉంచారని ప్రజలు ఆరోపిస్తున్నారుఅత్యవసర సమయంలో పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడే అంబులెన్స్‌ను వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు అం దుబాటులోకి తీసుకురావాలని వారు స్థానిక ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు.

# ఫార్మసీ రంగంలో పరిశోధనలు జాతీయ అభివృద్ధికి కీలకం..

- **చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సీహెచ్.వీ. పురుషోత్తం రెడ్డి..**




**మొయినాబాద్ మహా:**ఫార్మసీ రంగంలో పరిశోధ నలు జాతీయ అభివృద్ధికి ఎంతో కీలకమని చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ సీహెచ్.వీ. పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ లోగల చైతన్య డీమ్డ్ టూబీ యూ నివర్సిటీలో “ఏథోసోమ్ బేస్డ్ క్యారియర్ ఫర్ ట్రాన్స్‌డె ర్మల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్” అనే అంశంపై పరిశోధన సిద్ధాంతానికి నల్లగండ్ల రజితకు పీహెచ్.డీ. డిగ్రీ పట్టా లభించగా.. ఈ పరిశోధన డాక్టర్ కె. డానియల్ పర్యవే క్షణలో పూర్తి చేసి ఆమె ఈ ఘనత సాధించారు. యూ నివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ సీహెచ్. వీ.పురుషోత్తం రెడ్డి చేతుల మీదగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మసీ రంగంలో పరిశోధనలు జాతీయభివృద్ధికి ఎంతో కీల కమన్నారు. చర్మం ద్వారా ఔషధాలను సమర్థవంతం గా అందించే విధంగా ఏథోసోమ్ ఆధారిత క్యారియర్ పై పరిశోధన చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సృజనాత్మక సమాజ అవసరాలకు అనుగు ణమైన పరిశోధనలు యూనివర్సిటీకి గర్వకారణమ ని,సాంకేతిక శాస్త్రీయ పురోగతులు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా సామాజిక ఆకాంక్షలు, అభివృ ద్ధి అవసరాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. చైతన్య యూనివర్సిటీ ఫార్మసీ విభాగం సమాజానికి ఉపయోగపడే వినూత్నమైన పరిశోధనలను ప్రోత్సహి స్తూ.. ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైస్ ఛాన్సలర్ జీ శంకర్ లింగం, ఆచార్య క్రిస్టోఫర్, ఎ. రాజు, జీ. కుమార స్వామి, బి. రాజేందర్ రెడ్డి, ఈ.జగదీష్ కుమార్, వి. సృజన, డాక్టర్ సరిత చుక్క, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబురెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ బాధితులకు న్యాయం చేయండి

- **22ఏ భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలి.**
- **రెవెన్యూ శాఖ మంత్రికి వెలిచాల రాజేందర్‌రావు విజ్ఞప్తి**

**కరీంనగర్ మహా** కరీంనగర్‌లో 22ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న భూముల బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. శుక్రవారం జగిత్యాలలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాల్లో 22ఏ జాబితా కారణంగా వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రిజిస్ట్రేషన్లు జరిగిన పట్టా భూములు నిషేధిత జాబితాలో చేరడంతో క్రయవిక్రయాలు నిలిచిపోయాయని తెలిపారు. అర్హత కలిగిన, ఎలాంటి వివాదాలు లేని భూములను నిబంధనల ప్రకారం పరిశీలించి 22ఏ జాబితా నుంచి తొలగించాలని కోరారు.

**సానుకూలంగా స్పందించిన మంత్రి**

రాజేందర్‌రావు విజ్ఞప్తిపై మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి, సమస్యను వెంటనే పరిష్కరించేలా కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. మంత్రి ఆదేశాల అనంతరం రాజేందర్‌రావు ఇప్పటికే రెండుసార్లు కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి కలెక్టర్ చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు.“బాధితులు ఎలాంటి ఆందోళన చెందవద్దు. అర్హత ఉన్న భూములకు న్యాయం జరిగే వరకు వారి తరపున పోరాడుతాను. త్వరలోనే మంచి నిర్ణయం వస్తుంది” అని వెలిచాల రాజేందర్‌రావు తెలిపారు.

# బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ రాజీనామా చేయాలి

- **వరంగల్ కోర్టు ముందు నిరసన చేపట్టిన న్యాయవాదులు**
- **మనన్ కుమార్ రాజీనామా చేసే వరకు దేశ వ్యాప్తంగా నిరసనలు**




**హనుమకొండ మహా :** బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ చేస్తున్న అనుచిత చర్యల వల్ల బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గౌరవాన్ని, విశ్వసనీయతను, సంస్థాగత వైభవాన్ని కోల్పోయిందని వాటన్నింటి పునరుద్ధరించడానికి అడ్వకేట్స్ యాక్ట్ ప్రకారం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను చట్టబద్ధంగా నడపటానికి బిసిఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా రాజీనామాను డిమాండ్ చేస్తూ వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయవాదులు కోర్టు ప్రధాన గేటు ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం తెలిపారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో బాగంగా శుక్రవారం హనుమకొండలో జరిగిన నిరసనలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ ఐ ఎల్ యు రాష్ట్ర కోశాధికారి ఎన్నంశెట్టి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ న్యాయవాద వృత్తి నిలబెట్టాల్సిన రాజ్యాంగ విలువలకు కట్టుబడి పనిచేసే న్యాయవాదుల నిజమైన ప్రజాస్వామిక, స్వతంత్ర, ప్రాతినిధ్య సంస్థగా బిసిఐని చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా భ్రష్టు పట్టిస్తున్నాడని, ఏకపక్ష నిర్ణయాల వల్ల న్యాయవాదులకు రక్షణ కరువైందని అన్నారు. ఉన్నత విద్యా సంస్థ అయిన నల్సార్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించి కాబోయే న్యాయవాదుల భవిషత్ ను నాశనం చేయాలని చూసిన మనన్ కుమార్ మిశ్రా భారత బార్ కౌన్సిల్ చైర్మన్ పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనుచిత చర్యలకు పాల్పడి విద్యార్థులకు క్షమాపణ చెప్పిన మనన్ కుమార్ చైర్మన్ పదవికి అనర్హుడని అన్నారు. తన ఆదిపత్య ధోరణితో, పలుకబడితో, బిజెపి అండతో గత 14 ఏండ్లుగా చైర్మన్ గా కొనసాగుతూ తన వ్యక్తిగత నిర్ణయాలతో ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచి స్వీయ ప్రయోజనాలు పొందుతున్నారని విమర్శించారు. మనన్ కుమార్ బిజెపి పార్టీ తరుపున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన కూడా బి సి ఐ చైర్మన్ పదవిని విడిచిపెట్టకుండా న్యాయవాద వ్యవస్థకే విలువ లేకుండా చేస్తున్నారని అన్నారు. ఆయన పరిధిలోకి రాని ముఖ్యమైన విషయాలైన పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 రద్దు, రైతు వ్యతిరేక చట్టాలపై ఆందోళన గూర్చి, వ్యవసాయ కార్మికుల ఆందోళన గూర్చి జారీ చేసిన ప్రకటనలు బిసిఐ విలువను దిగజారుస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా నడవాల్సిన వ్యవస్థల పై అజమాయిషీ చేస్తుందని అలాంటి దుర్మార్గ పాలన కొనసాగిస్తున్న బిజెపి కి వంత పాడుతూ బిసిఐ ని భ్రష్టు పట్టిస్తున్న చైర్మన్ మనన్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. మనన్ కుమార్ రాజీనామా చేసే వరకు దేశ వ్యాప్తంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. 1961 న్యాయవాదుల చట్టం కింద ఏర్పాటు చేసిన బి సి ఐ చట్టబద్ధమైన సంస్థ అని రాజ్యాంగ బద్ధంగా విధులను నిర్వహించి న్యాయవాదుల హక్కుల కోసం, రక్షణ కోసం పనిచేయాలని చైర్మన్ మనస్ కుమార్ అందుకు భిన్నంగా ప్రవర్తించడంతో దేశ వ్యాప్తంగా న్యాయవాదులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. విభిన్న రాజకీయ భావాలున్న న్యాయవాదులకు నాయకత్వం వహించే బిసిఐ చైర్మన్ ఒక పార్టీకి, ఒక భావజాలానికి చెంది ఆ పదవిలో కొనసాగుతూ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. జంతర్ మంతర్ దగ్గర నిరసన తెలిపిన విద్యార్థులను దేశ వ్యతిరేక శక్తులని, దేశ ద్రోహులని మాట్లాడడం సరికాదని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎల్ యు రాష్ట్ర కమిటీ సభ్యులు సారంపల్లి మధుసూదన్ రెడ్డి, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు జన్ను పద్మ, జిల్లా నాయకుడు పెండ్యాల అనిల్, జన్ను ప్రభాకర్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రఘుపతి, ఐ ఎ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమనాథం శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్తపల్లి చిరంజీవి, చంద్రమౌళి, మేడారపు రంజిత్, పాము రమేష్, న్యాయవాదులు అబ్దుల్ నబి, ఆనంద్, గంజి రమేష్, గంధం శివ, పూర్ణచందర్, భవాని ప్రసాద్, ప్రభంజన్, పూసపల్లి శ్రీనివాస్, యాకస్వామి, బండి మొగిలి, ఇజ్జగిరి సురేష్, మల్లేష్, విష్ణు వర్ధన్, వేముల రమేష్, బండి హరీష్, గురిమిల్ల రాజు, మర్రి రాజు, బానోత్ విజయ్, మేకల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా కప్పల రాజు

**మహేశ్వరం, మహా :** మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా కప్పల రాజు నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆదేశాల మేరకు జారీ చేసిన నియామక పత్రాన్ని తుక్కుగూడలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి అందజేశారు.

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తా**

ఈ సందర్భంగా కప్పల రాజు మాట్లాడుతూ.. తనకు లభించిన పదవిని బాధ్యతగా భావిస్తూ మండలంలోని ప్రతి గ్రామంలో పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.






# సింగరేణి హెల్త్ కార్డులలో జరుగుతున్న వ్యత్యాసాలపై యాజమాన్యం దృష్టి సారించాలి

- **సింగరేణి యాజమాన్యానికి విప్లవ కార్మిక సంఘాల డిమాండ్**

**బెల్లంపల్లి ,మహా:** సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్నసింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో హెల్త్ కార్డు విధానాన్ని అమలు చేస్తున్నారని హెల్త్ కార్డు వినియోగంలో కొందరికి పూర్తి స్థాయి వైద్య సేవలందుతుండగా,కొంతమందికి చికిత్సలు ఆసుపత్రుల ఎంపిక, నగదు రహిత వైద్యం వంటి అంశాల్లో వ్యత్యాసాలు కనిపిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని సంబంధిత అంశంపై దృష్టి సారించి సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఒకే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు హెల్త్ కార్డు సేవల్లో ఎందుకు తేడాలు వస్తున్నాయో సింగరేణి యాజమాన్యం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని కార్డు ఉన్న ప్రతి అర్హుడైన ఉద్యోగి, పెన్షనర్, కుటుంబ సభ్యుడికి సమానమైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సూచించారు .“ఆరోగ్య సేవల్లో అందరికీ సమాన హక్కు ఉండాలి... సింగరేణి హెల్త్ కార్డుల విషయంలో వ్యత్యాసాలకు స్వస్తి పలకాలి” అంటూ కార్మిక వర్గం డిమాండ్ చేస్తోందనీ ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యలను పరిష్కారం చేయాలని,లేనిపక్షంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యం మరియు ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించాయి. కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి మని రాంసింగ్, ఎఐఎఫ్టియు శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పోచ మల్లు, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్లు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎంపిక

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ సూచనలతో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పెన్నింటి రఘునాథరెడ్డి సమక్షంలో ఎంపిక చేశారు. బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆదేశాలతో బెల్లంపల్లి పట్టణంలో నూతన కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా దేవసాని ఆనంద్ , పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా దుబాసి వెంకటస్వామి, ఇక్రముద్దీన్ ,కొత్తపల్లి శ్యాం కుమార్ ,అబ్దుల్ కలీల్ ఆడెపు మహేష్ ,ఎండి వాజిద్ ,ప్రధాన కార్యదర్శులుగా దెబ్బటి రమేష్, కన్నూరి వెంకటేష్,గుజ్జ రవి ,కొట్టే వెంకటస్వామి,గంధం రమేష్,ఎండి జమీల్ , కార్యదర్శులుగా పారపల్లి పరమేష్ ,కేశబోయిన శ్రీనివాస్, అచ్చిన సాయికిరణ్ మరెల్లి శ్రీనివాస్,జాన్ సుందర్,ఎల్తూరి శంకర్ , కార్యవర్గ సభ్యులుగా కాశీపాక రాజారత్నం ,రాసబత్తుల వెంకటి, మంతెన కొమురయ్య ,దాసరి రాజలింగు, ఆరకొండ మొండి, పంగా బొంద్యాలు ఎన్నికైనట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని ఎన్నికైన నూతన కార్యవర్గ కమిటీ ప్రకటించింది.



# నేరాల నియంత్రణలో వ్యాపారస్తుల భాగస్వామ్యం తప్పనిసరి

- **వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్**

**హనుమకొండ మహా ;**నేరాల నియంత్రణలో వ్యాపారస్తులు భాగస్వాములు కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపిఎపి సూచించారు. నేరాల నియంత్రణలో సిసి కెమెరాల ప్రాధాన్యత పై సెంట్రల్ జోన్ పోలీసుల అధ్వర్యంలో నగరానికి చెందిన వ్యాపారస్తులకు స్థానిక అంబేద్కర్ శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ప్రధాన రోడ్డు మార్గాల్లో వ్యాపారాలు నిర్వహించుకునే వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని వ్యాపారస్తులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ప్రజల భద్రత కల్పించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, అలాగని ఇంతమంది ప్రజలకు వ్యక్తిగత భద్రత కల్పించడం కష్టసాధ్యమని, నేరాల నియంత్రణలో పోలీసులు తమ వంతు కృషి చేస్తూనే వుంటారు. పూర్తి స్థాయిలో నేరాలు జరగకుండా వుండాలంటే ప్రతి ఒక్కరు పోలీసుల మాదిరిగా వ్యవహరిస్తూ పోలీసులకు సహకరిస్తే సమాజంలోని ప్రజలకు భద్రత కల్పించడం సులభమవుతుందని. ఇందులో భాగంగా ప్రతి వ్యాపారస్తుడు తప్పని సరిగా రోడ్డుపై దృష్యాలు కనిపించే విధంగా నాణ్యమైన ఒకటి లేదా రెండు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొవాల్సిన అవసరం ఎంతైన వుందని. ముఖ్యంగా 30 రోజుల బ్యాకఆఫ్ వుండే విధంగా జాగ్రత్త పడాలని, వ్యాపారస్తులు సిసి కెమెరాలు ఎర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరోక్షంగా భద్రత కల్పించినవారు అవుతారని, నేరాల నియంత్రణలో సిసి కెమెరాల చాలా కీలకంగా పనిచేస్తాయని, నేను సైతం కార్యక్రమము ద్వారా ప్రతి వ్యాపాస్తుడు సిసి కెమెరాల ఎర్పాటు చేసుకోవాలని, సిసి కెమెరాల నిఘాలో వున్నారాని తెలిస్తే నేరస్తులు నేరాల చేసేందుకుగా భయపడుతారని, అలాగే ప్రధాన రోడ్డు మార్గాలపై వ్యాపారం నిర్వహించుకునే వ్యాపాస్తులు రోడ్లపై జరిగే రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులను త్వరితగతిన హస్పటల్ తలించి వారి ప్రాణాలను నిలబెట్టెందుకు కృషి చేసివారికి కేంద్ర ప్రభుత్వం రాహవీర్ పథకంగా ద్వారా కలెక్టర్ చేతుల మీదుగా 25వేల రూపాయల నగదు పురస్కారం అందించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత, ఎసిపిలు నర్సింగరావు, సత్యనారయణతో పాటు ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు వ్యాపారస్తులు పాల్గోన్నారు.



# నేడు జిల్లాలో రెండు కోర్టులు ప్రారంభం

- **మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ వీరయ్య**

**మందమర్రి, మహా :** నేడే మంచిర్యాల జిల్లాలో మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో రెండు న్యాయస్థానాలు ప్రారంభం అవుతున్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ వీరయ్య తెలిపారు. మందమర్రి పట్టణంలో కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును శనివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కాగామధ్యాహ్నం 12 గంటలకు బెల్లంపల్లి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో వేలుస్తున్న న్యాయస్థానాలను ప్రారంభించేందుకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమాపాక లు వస్తున్నారని ఆయన వివరించారు.

**కోర్టు ప్రారంభానికి అందరూ ఆహ్వానితులే**

మందమర్రిలో కోర్టు ప్రారంభానికి వర్తక వ్యాపారులు, విద్యార్థులు, మేధావులు, డిటిపి ఆపరేటర్ల యజమానులు, జిరాక్స్ సెంటర్ల యజమానులు, ఉపాధ్యాయులు హాజరుకావాలని మందమర్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిరంజీవి పిలుపునిచ్చారు. న్యాయవాది వృత్తి చేపట్టిన వారు మందమరి మండలంలో దాదాపు 80 మంది ఉన్నారని చెప్పారు. ఇంత క్రితం వీరందరూ లక్షట్ పేట కు వెళ్లి వివిధ కేసులను వాదించేదని అన్నారు. ఆ తర్వాత మంచిర్యాలకు రావడంతో కొంత ప్రయాణ ప్రాయస తగ్గిందని తెలిపారు. ఇప్పుడు మా ఊళ్లోనే మాకు న్యాయస్థానం ఏర్పడడం ఆనందంగా ఉంది అన్నారు. చాలా సంవత్సరాల క్రితమే న్యాయస్థానం మందమర్రికి వచ్చినప్పటికీ ఇక్కడ గిరిజన చట్టం 1/70 ఉన్న కారణంగా సొంత భవనానికి కష్టమైందన్నారు. చివరికి చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు కృషి, సింగరేణి కాలరీస్ కంపెనీ వల్ల న్యాయస్థానం ప్రారంభం కావడం తనకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, సీనియర్ న్యాయవాది ఎండి సాంధాని, సెల్వరాజ్, మేకల రాజన్న, రంజిత్ కుమార్, నోముల సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్ల సర్పంచ్ జగన్‌ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఎమ్మార్పీఎస్ తోనే తగిన గుర్తింపు**
**పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**

**కొత్తూరు ఆగస్టు 21 మహా:** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో, రాజకీయ ఓనమాలు నేర్చుకొని సర్పంచిగా గెలుపొంది గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ను ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ లో తమ తోటి సహచరుడు సర్పంచిగా గెలుపొందడం తమకెంతో సంతోషకరంగా ఉందన్నారు. ఎమ్మార్పీఎస్ లో అనేక ఉద్యమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిన ఎర్రోళ్ల జగన్ గ్రామాభివృద్ధిలో కూడా తన మార్కును కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఎస్సీ వర్గీకరణ కోసం తామంతా ఐక్యంగా కలిసి పోరాటం చేశామని తెలిపారు. అనంతరం సర్పంచ్ జగన్ మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ సారాధ్యంలో ఎమ్మార్పీఎస్ లోనే తనకు తగిన గుర్తింపు లభించిందని చెప్పారు. పని పట్ల నిబద్ధత దానిని సాధించేవరకు అలుపెరగని పోరాటం చేసే తత్వం మందకృష్ణ మాదిగ దగ్గర నేర్చుకున్నానని పేర్కొన్నారు. అదే ఒరవడితో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తానని చెప్పారు.సన్మానించిన వారిలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామచంద్రయ్య మాదిగ,రేణుక మాదిగ,రాష్ట్ర నాయకులు వి ఎస్ రాజు మాదిగ,జిల్లా నాయకులు అయిత రమేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు కొమ్ము శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర హాస్టల్‌లో వసతులు మెరుగుపరచాలి!

**ఎస్ఎఫ్ఐ నాయకులు మాల చందు**

చేవెళ్ల ఆగస్టు 21 మహా:ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి అని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆయన సందర్శించి ఆయన విద్యార్థులతో మాట్లాడారు. వసతి, భోజనం, తాగునీరు, పారిశుధ్యం, చదువుకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు హాస్టల్‌లో నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, పారిశుధ్యంతో పాటు మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని సంబంధిత అధికారులను కోరారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చందు డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు.




# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ముగ్గురి పై కేసు నమోదు, ఇద్దరి అరెస్ట్**

హనుమకొండ, మహా ; హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పోలీస్ పెట్రోలింగ్ లో భారీగా అక్రమ రేషన్ బియ్యాన్ని హసన్‌పర్తి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**వివరాల్లోకి వెళ్తే..**

21 8 2026 తేదీ మధ్యాహ్నం సుమారు 12 00 గంటల ప్రాంతంలో హసన్‌పర్తి నుండి హన్మకొండ వైపు రెండు ఆటో ట్రాలీలలో అక్రమంగా పి.డి.ఎస్ బియ్యం (రేషన్ బియ్యం) తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంతో, వెంటనే అప్రమత్తమైన పోలీసులు నల్లగట్టు గుట్ట వై జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో హసన్‌పర్తి నుండి హన్మకొండ వైపు వస్తున్న రెండు ఆటో ట్రాలీలను అడ్డుకుని, పంచుల సమక్షంలో తనిఖీ చేయగా వాటిలో అక్రమంగా తరలిస్తున్న పి.డి.ఎస్ బియ్యం బస్తాలు లభ్యమయ్యాయి.

**స్వాధీనం చేసుకున్న నిందితులు వివరాలు..**

ఒర్సు భాను తండ్రి: రాములు, వయస్సు: 34 సంవత్సరాలు, కులం: వడ్డేర, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: హసన్‌పర్తి గ్రామం & మండలం, హన్మకొండ జిల్లా. వాహనం ఆటో ట్రాలీ నంబర్ TS03UD0387 స్వాధీనం: 100 బస్తాలు సుమారు 43 క్వింటాళ్లు, విలువ రూ.1 50 500, సిరిగిరి సంపత్ తండ్రి: పెంటయ్య, వయస్సు: 33 సంవత్సరాలు, కులం: బేడ బుడగజంగం, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: హసన్‌పర్తి గ్రామం & మండలం, హన్మకొండ జిల్లా. వాహనం ఆటో ట్రాలీ నంబర్ TS03UD0406 స్వాధీనం: 100 బస్తాలు సుమారు 41 క్వింటాళ్లు, దీని విలువ రూ. 1,43,500మొత్తం స్వాధీనం చేసుకున్న బియ్యం: 84 క్వింటాళ్లు 200 బస్తాలు గా వీటి విలువ మొత్తం రూ. 2,94,000 గా ఇన్స్పెక్టర్ ఏమైందో తెలిపారు. వీటితోపాటు రెండు ఆటో ట్రాలీలు స్వాధీనం చేసుకునినిందితులను విచారించగా, చిత్తారి కోటిలింగం అనే వ్యక్తి సూచనల మేరకు హసన్‌పర్తి పరిసర గ్రామాల ప్రజల నుండి కేజీ రూ. 15/ చొప్పున తక్కువ ధరకు కొనుగోలు చేసి, దాన్ని కిలో రూ. 35/ ల చొప్పున ఎక్కువ ధరకు విక్రయించడానికి తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారు. సదరు బియ్యాన్ని, వాహనాలను పంచనామా నిర్వహించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# భూముల రీసర్వేతో పురోగతి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా ఎంపిక చేసిన వివిధ గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీసర్వేతో పురోగతి చెందుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు అన్నారు. శుక్రవారం కోటపల్లి మండలం పారుపల్లి, ఆయేపెల్లి గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రాఘవేంద్ర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ రీసర్వే పనుల పురోగతి చెందడం వల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా కొనసాగుతుందని, రీసర్వే ప్రక్రియకు రైతులు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు.రీసర్వే పనులను నిర్దేశిత విధానాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతి అందాల నడుమ నటి నికితా శర్మ ఆకట్టుకునే లుక్‌లో కనిపించారు. పచ్చదనంతో నిండిన ప్రదేశంలో చెక్క రైలింగ్‌పై కూర్చొని వెనక్కి తిరిగి చూస్తున్న ఆమె ఫొటోలు సోషల్ మీడియాలో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పచ్చని పూల చీర, బ్యాక్‌లెస్ బ్లౌజ్‌లో కనిపించిన నికితా శర్మ సంప్రదాయ అందానికి గ్లామర్ టచ్ జోడించారు. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా కూర్చొని, తనదైన స్టైల్‌లో పోజులిచ్చిన ఈ ఫొటోలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రకృతిలో మమేకమైనట్టుగా కనిపిస్తున్న ఈ అందమైన క్షణాలను ఆమె అభిమానులతో పంచుకున్నారు.నికితా శర్మ ప్రధానంగా టెలివిజన్ నటిగా మంచి గుర్తింపు పొందారు. 2013లో 'ఏ ది సీరియల్'లో తానీ పాత్రతో నటనా ప్రయాణాన్ని రంభించారు. అదే ఏడాది 'దో దిల్ ఏక్ జాన్'లో అంతర కౌల్ పాత్రలో నటించి మరింత గుర్తింపు సంపాదించారు. ఆ తర్వాత 'స్వరాగిణి–జోడే రిష్తోం కే సుర్'లో కవితా రాయ్, 'మహాకాళి–అంత్ హీ ఆరంభ్ హై'లో లక్ష్మీదేవి పాత్రల్లోv నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఫిర్ లౌట్ ఆయీ నాగిన్'లో నందిని, శివాని పాత్రల్లోనూ మెప్పించారు.

# ప్రకృతి ఒడిలో నికితా శర్మ అందాల సందడి

టెలివిజన్‌లో వరుస అవకాశాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నికితా శర్మ ఇటీవలి కాలంలో సినిమాలపైనా దృష్టి సారించారు. 2024లో విడుదలైన గుజరాతీ థ్రిల్లర్ '31st Movie'లో నటించారు. 2025లో వచ్చిన హారర్ కామెడీ 'ఓయే భూత్నీ కే'లోనూ కనిపించారు. ప్రస్తుతం 'షైతానీ రస్మేన్' వంటి సూపర్‌నేచురల్ సిరీస్‌తో పాటు 2026లో రానున్న 'అండర్‌కవర్ బాస్ లేడీ', 'మేరీ సాంకీ దుల్హనియా' వంటి ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. టెలివిజన్‌తో పాటు సినిమాల్లోనూ తన కెరీర్‌ను విస్తరిస్తున్న నికితా శర్మ.. విభిన్నమైన పాత్రలు, గ్లామరస్ లుక్స్‌తో అభిమానులను అలరిస్తున్నారు. తెరపై నటనతో మెప్పిస్తూనే సోషల్ మీడియాలో తన స్టైలిష్ ఫొటోలతోనూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.

# అక్టోబర్‌లో 'వారణాసి' షూటింగ్ పూర్తి?

మహేష్ బాబు, ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు పెంచుకున్న ఈ ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ తరహా విజువల్స్, యాక్షన్, అడ్వెంచర్ అంశాలతో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులకు అందించేందుకు చిత్రబృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం.ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతున్న ఈ సినిమాను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని రాజమౌళి లక్ష్యంగా పెట్టుకున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. షూటింగ్‌ను ముందుగానే ముగించి, పోస్ట్ ప్రొడక్షన్, విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక పనులకు ఎక్కువ సమయం కేటాయించేలా ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. రాజమౌళి సినిమాల్లో విజువల్ క్వాలిటీ, సాంకేతిక నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. అందుకే 'వారణాసి' విషయంలోనూ ప్రతి పనిని పక్కా షెడ్యూల్‌తో పూర్తి చేయాలని టీమ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే 'వారణాసి' చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడం, మహేష్ బాబు తొలిసారి ఆయనతో కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. అంతర్జాతీయ అడ్వెంచర్ నేపథ్యంలో సాగే కథలో మహేష్ బాబు సరికొత్త గెటప్‌లో కనిపించనున్నట్లు సమాచారం. భారీ యాక్షన్ సన్నివేశాలు, విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం మహేష్ బాబు స్టార్‌డమ్‌కు రాజమౌళి బ్రాండ్‌ను జోడించడంతో బాక్సాఫీస్‌పై భారీ ప్రభావం చూపుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# సినిమా చూసి సందీప్ బీర్ ఓపెన్ చేశాడు

సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'రోమాంచకం' సినిమా ప్రమోషన్స్‌లో నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా ఆసక్తికర విషయాలను వెల్లడించారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రానికి వేణుగోపాల్ రెడ్డి దర్శకత్వం వహించగా, సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. తాజాగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సినిమా నిర్మాణం, దర్శకుడి కష్టం, ఫస్ట్ కాపీ చూసిన తర్వాత సందీప్ రెడ్డి వంగా స్పందన గురించి నిర్మాత మాట్లాడారు.దాదాపు 15 నెలల క్రితం దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి ఈ కథను తనకు చెప్పారని ప్రణయ్ తెలిపారు. కథ చెప్పే సమయంలో దర్శకుడు అన్ని పాత్రలను స్వయంగా నటించి చూపించడంతో కథపై ఆసక్తి కలిగి వెంటనే సినిమా చేయడానికి అంగీకరించినట్లు చెప్పారు. నటీనటులకు సుమారు మూడు నెలల పాటు రిహార్సల్స్ నిర్వహించిన తర్వాత షూటింగ్ ప్రారంభించామని వెల్లడించారు. సినిమా ఫస్ట్ కాపీ చూసినప్పుడు చాలా కొత్తగా, ఫ్రెష్‌గా అనిపించిందని ఆయన పేర్కొన్నారు.షూటింగ్ సమయంలో ఎదురైన అనుభవాలను కూడా ప్రణయ్ పంచుకున్నారు. చెన్నై సముద్ర తీర ప్రాంతంలో ఎండల్లో దాదాపు పది రోజుల పాటు షూటింగ్ నిర్వహించినట్లు చెప్పారు. తాను ఇతర పనుల్లో బిజీగా ఉండటంతో ఆ షెడ్యూల్‌కు వెళ్లలేకపోయానని, షూటింగ్ పూర్తయ్యాక దర్శకుడిని చూసి గుర్తుపట్టలేనంతగా ఎండకు మారిపోయారని సరదాగా వ్యాఖ్యానించారు.సినిమా బడ్జెట్ విషయంలో దర్శకుడు ఎంతో క్రమశిక్షణగా వ్యవహరించారని నిర్మాత ప్రశంసించారు. మొదటి రోజు పేపర్‌పై నిర్ణయించిన బడ్జెట్‌లోనే సినిమాను పూర్తి చేశారని తెలిపారు. క్లిష్టమైన లొకేషన్లలో సినిమాటోగ్రాఫర్ పవన్ అద్భుతమైన విజువల్స్ అందించారని టెక్నికల్ టీమ్‌ను అభినందించారు.ఇక 'రోమాంచకం' ఫస్ట్ కట్ చూసిన తర్వాత సందీప్ రెడ్డి వంగా స్పందన గురించి అడిగినప్పుడు ప్రణయ్ ఆసక్తికర విషయాన్ని చెప్పారు. సినిమా చూసి సందీప్ చాలా సంతోషించారని, ప్రిలిమినరీ కట్ చూసిన అనంతరం తనకు స్వయంగా బీర్ ఓపెన్ చేసి ఇచ్చారని నవ్వుతూ వెల్లడించారు.అదే కార్యక్రమంలో తన జీవితంలో అత్యంత రోమాంచకమైన క్షణం ఏదని అడిగిన ప్రశ్నకు కూడా ప్రణయ్ సరదాగా సమాధానమిచ్చారు. తన తల్లి చూపించిన అమ్మాయిని పెళ్లి చేసుకోవడమే తన జీవితంలో అలాంటి సందర్భమని చెప్పారు.సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన ఈ సినిమాకు విడుదల పరంగానూ మంచి సపోర్ట్ లభించినట్లు నిర్మాత తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో సునీల్ నారంగ్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారని చెప్పారు. సెప్టెంబర్ 3న థియేటర్లలోకి రానున్న 'రోమాంచకం' ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందనే నమ్మకాన్ని ప్రణయ్ వ్యక్తం చేశారు.



# 'ఫౌజీ'లో రెండు భారీ యాక్షన్ బ్లాక్స్?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సినిమా షూటింగ్‌కు సంబంధించిన కొన్ని దృశ్యాలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ముఖ్యంగా సినిమాలో ఉండబోయే రెండు కీలక యాక్షన్ సన్నివేశాలపై ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 'ఫౌజీ'లో భారీ అండర్‌వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించినట్లు సమాచారం. ఈ సన్నివేశం కోసం దాదాపు 20 రోజుల పాటు ప్రత్యేకంగా చిత్రీకరణ నిర్వహించినట్లు తెలుస్తోంది. సినిమాకు ఈ యాక్షన్ బ్లాక్ ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశం ఉందని టాక్. మరోవైపు నరసింహస్వామి నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని మరో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను రూపొందించినట్లు సమాచారం. ఈ సన్నివేశంలో ప్రభాస్ యాక్షన్‌తో పాటు భావోద్వేగాలను కూడా చూపించనున్నారని తెలుస్తోంది. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ ఫైట్‌కు ముగ్గురు ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్లు పనిచేసినట్లు సమాచారం.సినిమా ద్వితీయార్థంలో ఈ రెండు యాక్షన్ ఎపిసోడ్లు కీలకంగా ఉండనున్నాయని తెలుస్తోంది. యాక్షన్, ఎమోషన్, విజువల్ ఎఫెక్ట్స్ కలయికతో వీటిని ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని కలిగించేలా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రభాస్‌కు సంబంధించిన ఓ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో ఆయన ఎరుపు రంగు షర్ట్, నలుపు రంగు ప్యాంట్‌లో ఫార్మల్ లుక్‌లో కనిపిస్తున్నారు. 'మిర్చి' తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి లుక్‌లో చూడటం అరుదుగా ఉండటంతో అభిమానులు ఈ వీడియోపై ఆసక్తి చూపిస్తున్నారు.పీరియాడిక్ కథాంశం, హను రాఘవపూడి దర్శకత్వ శైలి, ప్రభాస్ స్టార్‌డమ్‌కు భారీ యాక్షన్ అంశాలు తోడవడంతో 'ఫౌజీ'పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇమాన్వి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని 2026 డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



# చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్.. మమిత దారెటు?

'ప్రేమలు' సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మమిత బైజు ఇప్పుడు వరుస అవకాశాలతో బిజీగా మారుతోంది. రీను పాత్రలో తన సహజమైన నటన, యూత్‌ఫుల్ లుక్‌తో ఆకట్టుకున్న ఈ మలయాళ భామకు ఆ సినిమా తర్వాత తెలుగుతో పాటు తమిళంలోనూ మంచి క్రేజ్ వచ్చింది. తాజాగా సూర్యతో కలిసి 'విశ్వనాథ్ అండ్ సన్స్'లో నటించడంతో స్టార్ హీరోల సినిమాల్లో మమిత ఎలా కనిపిస్తుందనే ఆసక్తి కూడా పెరిగింది. 'ప్రేమలు' తర్వాత ప్రదీప్ రంగనాథన్‌తో 'డ్యూడ్', విజయ్ నటించిన 'జన నాయకన్', ధనుష్‌కు సంబంధించిన 'కారా' వంటి ప్రాజెక్టులతో తమిళ ప్రేక్షకులకు కూడా పరిచయమైంది. వరుసగా పెద్ద హీరోల సినిమాల్లో కనిపిస్తుండటంతో మమిత కెరీర్ ఇప్పుడు మరో దశలోకి అడుగుపెడుతోందనే చర్చ మొదలైంది. ప్రస్తుతం ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి పాన్ ఇండియా స్టార్ల సినిమాల్లో హీరోయిన్ ఎంపిక కూడా ఆసక్తికరంగా మారుతోంది. రష్మిక, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, త్రిప్తి డిమ్రి వంటి హీరోయిన్లు పెద్ద ప్రాజెక్టుల్లో భాగమవుతున్న నేపథ్యంలో మమిత పేరు కూడా అలాంటి జాబితాలో చేరుతుందా అన్న ఆసక్తి నెలకొంది.అయితే మమిత ఇప్పటివరకు ఎక్కువగా సహజత్వానికి దగ్గరగా ఉండే ప్రేమకథలు, యూత్‌ఫుల్ పాత్రల్లోనే కనిపించింది. భారీ యాక్షన్ సినిమా, పెద్ద స్టార్ హీరో సరసన గ్లామర్‌తో కూడిన పాత్రలో ఆమెను ప్రేక్షకులు ఇంకా పూర్తిస్థాయిలో చూడలేదు. అందుకే అలాంటి భారీ ప్రాజెక్ట్ ఆమె కెరీర్‌కు కీలకంగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆమెకు ఉన్న ఫ్రెష్ ఫేస్ ఇమేజ్ కూడా అదనపు బలంగా మారొచ్చు.మమితను కేవలం మలయాళ హీరోయిన్‌గా పరిమితం చేయలేని పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తోంది. 'ప్రేమలు'తో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. తమిళంలోనూ విజయ్, ధనుష్, సూర్య వంటి స్టార్ హీరోల ప్రాజెక్టులతో ప్రేక్షకులకు పరిచయమైంది. దీంతో కొత్త పాన్ ఇండియా సినిమాలో ఆమెను ఎంపిక చేస్తే ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం తక్కువగా ఉంటుంది.ఇక మమిత తదుపరి అడుగు ఏ దిశలో ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. మరో చిన్న ప్రేమకథను ఎంచుకుంటుందా? లేక నేరుగా ఓ పాన్ ఇండియా స్టార్ సరసన భారీ చిత్రంలో కనిపిస్తుందా? అన్నది చూడాలి. ప్రస్తుత క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుంటే ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్ లేదా అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోల సరసన అవకాశం వస్తే మమిత కెరీర్ మరింత వేగంగా ముందుకు వెళ్లే అవకాశం ఉందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com